# ప్రజాశక్తి

శనివారం 7 సెప్టెంబర్ 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

# కొండంత అండగా నిలిచారు..

- కలెక్టర్‌కి లంక గ్రామాల ప్రజల కృతజ్ఞతలు
- ప్రజలకు అండగా ఉంటా..
- యంత్రాంగమంతా మీకోసమే పనిచేస్తోంది..
- కలెక్టర్ జె.వెంకటమురళి

లంక గ్రామాల ప్రజలకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న కలెక్టర్ వెంకటమురళి

**ప్రజాశక్తి-భట్టిప్రోలు, రేపల్లె, బాపట్ల జిల్లా**

'వరద ముంచిత్తితే.. మాకు దేవుడిలా సహాయక చర్యలు అందించారు.. కొండంత అండగా నిలిచి.. ఆహార పదార్థాలు, మినరల్ వాటర్ సమృద్ధిగా ఇచ్చారు.. గతంలో ఎన్నో వరదలు చూశాము, అధికారులు సక్రమంగా స్పందించేవారు కాదు, ఇప్పుడైతే అలాంటి పరిస్థితి కనిపించలేదు' అంటూ లంక గ్రామాల ప్రజలు కలెక్టర్ వెంకటమురళికి చేతులెత్తి నమస్కరించి.. కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లాలోని భట్టిప్రోలు, కొల్లూరు మండలాలలోని లంక గ్రామాలలో జిల్లా కలెక్టర్ వెంకటమురళి శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. లంక గ్రామాలలో ప్రజల ▶ 3లో

# మాగాణికి నీరిచ్చేదెప్పుడో.?

- రోజూ లక్షలాది క్యూసెక్కులు సముద్రం పాలు
- సాగునీటిపై నిర్ణయం తీసుకోవాలని కోరుతున్న రైతులు

**ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో**

రిజర్వాయర్లు నిండి పోయాయి. వరదలు ఏ స్థాయిలో ఉన్నాయో చూస్తున్నాం.. నిత్యం పది లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలవుతోంది. ఈ పరిస్థితిలోనూ జిల్లాలో మాగాణికి నీటిపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదు. ఇటీవలే ఆరుతడి పంటలకు మాత్రమే నీటిని విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించింది. కలెక్టర్ ఈ మేరకు ప్రకటన జారీ చేశారు. దీనిపై రైతులు తీవ్ర అసంతృప్తిగా ఉన్నారు. శ్రీశైలం, సాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజీలు అన్నీ నిండిపోయి నీరు సముద్రం పాలవుతున్నా మాగాణికి నీరివ్వకపోవడంపై రైతులు ఆగ్రహంగా ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా బోర్డు పేరుతో ఈ నిర్ణయం తీసుకుంది. దీనిపై రైతుసంఘం కూడా అభ్యంతరం వ్యక్తం చేసింది. రిజర్వాయర్లు నిండినప్పుడు కూడా నీళ్లికపోతే ఎలా.? అని ప్రశ్నించింది. దీనిపై రైతుల్లో చర్చ ప్రారంభమైంది. ఈ లోపే మళ్లీ విజయవాడ మునకతో అందరూ అక్కడే ఉన్నారు. మంత్రులు ఇద్దరూ అక్కడే సహాయకచర్యల్లో ఉన్నారు. ఎమ్మెల్యేలు కూడా ఎక్కువ మంది విజయవాడలోనే ఉంటున్నారు. అందరి దృష్టి ఇప్పుడు విజయవాడపైనే ఉంది. సాయాల పేరుతో ▶ 3లో

వరద బాధితులతో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి

## ప్రతి గృహానికీ రూ.25 వేల పరిహారం అందించాలి

# వజ్రాల వినాయకుడు

వినాయకచవితి సందర్భంగా శింగరాయకొండ ఆర్యవైశ్య గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రైల్వే రోడ్డులో కెంపులు, పచ్చలు, అమరికన్ డైమండ్స్‌తో వజ్రాల వినాయకుడిని తయారుచేసి.. పూజలకు సిద్ధం చేశారు. సుమారు లక్ష వజ్రాలతో పది అడుగుల వినాయక విగ్రహాన్ని రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు.

- ప్రజాశక్తి, శింగరాయకొండ

# దోమల నివారణకు ఫాగింగ్

**ప్రజాశక్తి-పొదిలి:** వాతావరణ ప్రభావంతో రోజురోజుకూ పెరుగుతున్న దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహిస్తున్నట్లు నగర పంచాయతీ కమిషనర్ పి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఆయన ఫాగింగ్ యంత్రాన్ని ప్రారంభించారు. దోమల నివారణకు రసాయనాలతో పిచికారీ చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే దోమల ప్రభావంతో చిన్నారులు, వృద్ధులు తీవ్ర అనారోగ్యం బారిన పడినట్లు గుర్తించామన్నారు. త్వరలో అన్ని ప్రాంతాలలో ఫాగింగ్ ముమ్మరం చేసి ప్రజారోగ్యాన్ని పెంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మారుతీరావు ఉన్నారు.

పొదిలిలో ఫాగింగ్ చేయిస్తున్న అధికారులు

# వీధి వ్యాపారులకు వరం.. పిఎం స్వానిధి పథకం

**ప్రజాశక్తి-కనిగిరి:** కేంద్ర ప్రభుత్వం వీధి వ్యాపారుల ఆర్థిక అభివృద్ధి ఎంతగానో దోహద పడుతుందని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వానిధి సే సమృద్ధి క్యాంప్‌లో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వీధి వ్యాపారులు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను తీర్చేందుకు వారికి బ్యాంకుల ద్వారా వడ్డీ రాయితీ కల్పించి మొదట రూ.10,000/- రుణంగా అందజేస్తారని, ఆ మొత్తం సక్రమంగా తిరిగి చెల్లించిన వారికి రూ.20,000/- ఆపైన, 3వ విడత రూ.30,000/- నుంచి రూ.50,000/- వరకు అందిస్తారని తెలిపారు. బ్యాంకుల నుంచి తీసుకునే రుణాలను సక్రమంగా చెల్లించడం ద్వారా వడ్డీ రాయితీ పొందడమే కాకుండా తదుపరి రుణాలకు అవకాశం ఉంటుందన్నారు. సమావేశంలో ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ అప్పారావు, ఫీల్డ్ ఆఫీసర్ సురేష్‌బాబు, మెప్మా సిఎం ఎం రఘు, సిఓ సురత్న , సిఎల్ ఆర్పి దీప్తి, హనిఫా తదితరులు పాల్గొన్నారు.


**Notice**

**IN THE COURT OF THE HON'BLE PRL. CIVIL JUDGE (SENIOR DIVISION) :: BAPATLA**

**I.P.No: 11/ 2016**

Between:
**Mirza Mohammad Saleem** - Petitioner
And
**G.Mithravardhan Reddy** & Others - Respondents

To,
R-13: **Shaik Moulali,** S/o. Not known, Back Side of 60 Feet Road, Rishi Velly Apartment, Srinivasarao Pet, Guntur Town and Dt.
R-20: **M.M.Khuddus,** S/o. **Azeemuddin,** teacher, Saida Street, Chandole(Vil), Pittalavanipalem(Md), Guntur Dt., Presently Bapatla Dist.,

పై నెంబరు ఐ.పి. లోని పిటీషనరు, తనను ఇన్‌సాల్వెంటుగా డిక్లేర్ చేయమని దాఖలు చేసిన పిటీషనులో 13 & 20వ రెస్పాండెంట్లు అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు **తే01-10-2024 దికి** వాయిదా వేసినారు. కావున **ఆరోజున ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి యెదుట స్వయముగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: **01-10-2024**

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

**S.B.TAJUDDIN,** పిటీషనర్ తరపు అడ్వకేట్, గుంటూరు, సెల్: **98483 55279**

---

**మహారాజ శ్రీ అద్దంకి సినియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**E.P. NO : 09/2019**

**O.S. NO : 76/2013**

కబాల విజయలక్ష్మి ...డిక్రీహోల్డర్
**VS**
గాలం ప్రభాకరావు ...జడ్జిమెంట్ డెటార్

**To**
గాలం ప్రభాకరరావు S/o. వెంకటేశ్వర్లు, వైదన గ్రామం, బల్లికురవ (మండలం)(బాపట్ల జిల్లా)

పై E.P.లో డిక్రీ హోల్డర్ డిక్రీ అమలు నెరవేర్చుటలో నిన్ను సివిల్ చెరసాలకు ఎందుకు పంపకూడదో కారణం చూపుటకు ORDER 21 RULE 37 క్రింద E.P. దాఖలు చేసి నీకు ఎన్ని మార్లు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా నీకు నోటీసు జారి నిమిత్తం వాయిదా 15-10-2024 తేదికి వేసి ఉన్నారు. ఆ రోజున నీవు ఉదయం 10.30 ని॥ లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, వకీలు ద్వారా గాని హాజరుపడి ఆక్షేపణలు తెలియపరచుకొనగలరు. లేని యెడల నీ పరోక్షమందు E.P. తీర్మానించబడునని తెలియ పరచడమైనది.

**// శ్రీయుత కోర్టు వారు ఉత్తర్వుల మేరకు //**

అద్దంకి: **కరి రామకృష్ణారావు**
తేది : 06.9.24 **B.A,.L.L.B,.**
**డిక్రీహోల్డర్ తరుపు అడ్వకేట్**

---

పత్రికా ప్రకటన

**మహారాజశ్రీ దర్శి సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో**

**I.A No. 556/2024**
**I.A NO. 349/2024**
**O.S.NO.165/2015**

**BETWEEN:**
కోటా శాంతకుమారి మరియొకరు ...పిటిషనర్స్/వాదులు
**మరియు**
చాగంటి రాంబాబు (DIED) వగైరాలు ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

**TO**
**R9)** చాగంటి నాగేశ్వరి W/o లేట్ రామారావు, వయసు 53 సంవత్సరాలు
**R10)** చాగంటి తేజస్విని W/o నాదెండ్ల విజయ్, వయస్సు 32 సంవత్సరాలు
**R11)** చాగంటి ప్రతాప్ S/o లేట్ రామారావు, వయస్సు 31 సంవత్సరాలు
అందరూ వ్యవసాయం, ఈస్ట్ కంభంపాడు గ్రామం, ముండ్లమూరు మండలం, ప్రకాశం డిస్ట్రిక్ట్, దర్శి, DMC

మీలో R9 కి భర్తన్నూ R10 మరియు R11 కు తండ్రిగారైన చాగంటి రామారావు చనిపోయినందున మిమ్ములను పై నెంబర్ దావాలో వారసులుగా అనగా D9 టు D11 గాచేర్చులాగున పిటిషనర్స్ పై నెంబర్ గల పిటిషన్ వేయగా పలుమార్లు కోర్టు వారి ద్వారా సమన్లు పంపినప్పటికిని మీరు కోర్టు సమన్లు తీసుకొనకుండా ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయుచున్నారనియు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం తేదీ 12-09-2024 నాటికి వాయిదా వేసి ఉన్నారు. మీరు ఆ రోజు ఉదయం గం॥ 10.30 నిమిషములకు లగాయితు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని మీ వకీల్ ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలుతెలుపుకోవలెను. లేనియెడల పై పిటిషన్ను మీ పరోక్షమున తీర్మానించబడును

**(శ్రీ కోర్టు వారు ఉత్తరువుల ప్రకారం)**

**దరిశి** **పల్లెపాగ ప్రేమ్ కుమార్**
**తేదీ: 06/09/2024** **అడ్వకేట్, దర్శి**
**సెల్ నెంబర్: 9908072700**

---

పత్రికా ప్రకటన

**మహారాజశ్రీ దర్శి సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో**

**I .A No. 551/2024**
**I.A NO. 344/2024**
**O.S.NO.165/2015**

**BETWEEN:**
కోటా శాంతకుమారి మరియొకరు ...పిటిషనర్స్/వాదులు
**మరియు**
చాగంటి రాంబాబు (DIED) వగైరాలు ....రెస్పాండెంట్స్/ప్రతివాదులు

**TO**
**R6)** చాగంటి శుభవతి భర్త లేట్ రాంబాబు వయసు 59
**R7)** చాగంటి శ్రీరాములు తండ్రి లేట్ రాంబాబు వయసు 40
**R8)** చాగంటి విద్యాసాగర్ తండ్రి లేట్ రాంబాబు వయసు 38
అందరూ వ్యవసాయం ప్రస్తుత నివాసం ప్లాట్ నెంబర్ 101 ఫస్ట్ ఫ్లోర్, పంతులు మెస్ అపార్ట్మెంట్ దగ్గర, సంతపేట, ఒంగోలు టౌన్, ప్రకాశం డిస్ట్రిక్ట్, సెల్ నెంబర్ 7095046837.

మీలో R6 కి భరన్నూ R7 మరియు R8 కు తండ్రిగారైన చాగంటి రాంబాబు చనిపోయినందున LR అప్లికేషన్ వేయుటలో 173 రోజుల ఆలస్యమును మన్నించమని పిటిషనర్స్ పై నెంబర్ గల పిటిషన్ వేయగా పలుమార్లు కోర్టు వారి ద్వారా సమన్లు పంపినప్పటికిని మీరు కోర్టు సమన్లు తీసుకొనకుండా ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయుచున్నారనియు, కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం తేదీ 12-09-2024 నాటికి వాయిదా వేసి ఉన్నారు. మీరు ఆ రోజు ఉదయం గం॥ 10.30 నిమిషములకు లగాయితు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని మీ వకీల్ ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలుతెలుపుకోవలెను. లేనియెడల పై పిటిషన్ను మీ పరోక్షమున తీర్మానించబడును

**(శ్రీ కోర్టు వారు ఉత్తరువుల ప్రకారం)**

**దరిశి** **పల్లెపాగ ప్రేమ్ కుమార్**
**తేదీ: 06/09/2024** **అడ్వకేట్, దర్శి**
**సెల్ నెంబర్: 9908072700**

---

పత్రికా ప్రకటన

**మహారాజశ్రీ దర్శి సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో**

**I .A No. 554/2024**
**I.A NO. 347/2024**
**O.S.NO.165/2015**

**BETWEEN:**
కోటా శాంతకుమారి మరియొకరు ...పిటిషనర్స్/వాదులు
**మరియు**
చాగంటి రాంబాబు (DIED) వగైరాలు ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

**TO**
**R9)** చాగంటి నాగేశ్వరి W/o లేట్ రామారావు, వయసు 53 సంవత్సరాలు
**R10)** చాగంటి తేజస్విని W/o నాదెండ్ల విజయ్, వయస్సు 32 సంవత్సరాలు
**R11)** చాగంటి ప్రతాప్ S/o లేట్ రామారావు, వయస్సు 31 సంవత్సరాలు
అందరూ వ్యవసాయం, ఈస్ట్ కంభంపాడు గ్రామం, ముండ్లమూరు మండలం, ప్రకాశం డిస్ట్రిక్ట్, దర్శి. DMC

మీలో R9 కి భర్తన్నూ R10 మరియు R11 కు తండ్రిగారైన చాగంటి రామారావు చనిపోయినందున LR అప్లికేషన్ వేయుటలో 1074 రోజుల ఆలస్యమును మన్నించమని పిటిషనర్స్ పై నెంబర్ గల పిటిషన్ వేయగా పలుమార్లు కోర్టువారి ద్వారా సమన్లు పంపినప్పటికిని మీరు కోర్టు సమన్లు తీసుకొనకుండా ఉద్దేశ పూర్వకంగా కాలయాపన చేయుచున్నారనియు, కావున శ్రీ కోర్టువారు మీహాజరు నిమిత్తం తేదీ 12-09-2024 నాటికి వాయిదా వేసి ఉన్నారు. మీరు ఆ రోజు ఉదయం గం॥ 10.30 నిమిషములకు లగాయితు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని మీ వకీల్ ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలుతెలుపుకో వలెను. లేనియెడల పై పిటిషన్ను మీ పరోక్షమున తీర్మానించబడును

**(శ్రీ కోర్టు వారు ఉత్తరువుల ప్రకారం)**

**దరిశి** **పల్లెపాగ ప్రేమ్ కుమార్**
**తేదీ: 06/09/2024** **అడ్వకేట్, దర్శి**
**సెల్ నెంబర్: 9908072700**

---

పత్రికా ప్రకటన

**మహారాజశ్రీ దర్శి సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో**

**I.A No. 555/2024**
**I.A NO. 348/2024**
**O.S.NO.165/2015**

**BETWEEN:**
కోటా శాంతకుమారి మరియొకరు ...పిటిషనర్స్/వాదులు
**మరియు**
చాగంటి రాంబాబు (DIED) వగైరాలు ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

**TO**
**R9**) చాగంటి నాగేశ్వరి W/o లేట్ రామారావు, వయసు 53 సంవత్సరాలు
**R10)** చాగంటి తేజస్విని W/o నాదెండ్ల విజయ్, వయస్సు 32 సంవత్సరాలు
**R11)** చాగంటి ప్రతాప్ S/o లేట్ రామారావు, వయస్సు 31 సంవత్సరాలు
అందరూ వ్యవసాయం, ఈస్ట్ కంభంపాడు గ్రామం, ముండ్లమూరు మండలం, ప్రకాశం డిస్ట్రిక్ట్, దర్శి, DMC

మీలో R6 కి భర్తన్నూ R7 మరియు R8 కు తండ్రిగారైన చాగంటి రాంబాబు చనిపోయినందున LR అప్లికేషన్ ఇన్ టైంలో వేయనందున పై నెంబర్ దావాలో గల అబేట్మెంట్ ఆర్డర్ తేదీ 02.04.2024ను రద్దు పరచులాగున పై పిటిషన్ను వేయగా పలుమార్లు కోర్టు వారి ద్వారా సమన్లు పంపినప్పటికిని మీరు కోర్టు సమన్లు తీసుకొనకుండా ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయుచున్నారని కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం తేదీ 12-09-2024 నాటికి వాయిదా వేసి ఉన్నారు. మీరు ఆ రోజు ఉదయం గం॥ 10.30 నిమిషములకు లగాయితు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని మీ వకీల్ ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలుతెలుపుకో వలెను. లేనియెడల పై పిటిషన్ను మీ పరోక్షమున తీర్మానించబడును

**(శ్రీ కోర్టు వారు ఉత్తరువుల ప్రకారం)**

**దరిశి** **పల్లెపాగ ప్రేమ్ కుమార్**
**తేదీ: 06/09/2024** **అడ్వకేట్, దర్శి**
**సెల్ నెంబర్: 9908072700**

---

పత్రికా ప్రకటన

**మహారాజశ్రీ దర్శి సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో**

**I .A No. 552/2024**
**I.A NO. 345/2024**
**O.S.NO.165/2015**

**BETWEEN:**
కోటా శాంతకుమారి మరియొకరు ...పిటిషనర్స్/వాదులు
**మరియు**
చాగంటి రాంబాబు (DIED) వగైరాలు ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

**TO**
**R6)** చాగంటి శుభవతి భర్త లేట్ రాంబాబు వయసు 59
**R7)** చాగంటి శ్రీరాములు తండ్రి లేట్ రాంబాబు వయసు 40
**R8)** చాగంటి విద్యాసాగర్ తండ్రి లేట్ రాంబాబు వయసు 38
అందరూ వ్యవసాయం ప్రస్తుత నివాసం ప్లాట్ నెంబర్ 101 ఫస్ట్ ఫ్లోర్, పంతులు మెస్ అపార్ట్మెంట్ దగ్గర, సంతపేట, ఒంగోలు టౌన్, ప్రకాశం డిస్ట్రిక్ట్ సెల్ నెంబర్ 7095046837.

మీలో R6 కి భర్తన్నూ R7 మరియు R8 కు తండ్రిగారైన చాగంటి రాంబాబు చనిపోయినందున LR అప్లికేషన్ ఇన్ టైంలో వేయనందున పై నెంబర్ దావాలో గల అబేట్మెంట్ ఆర్డర్ తేదీ 02.04.2024ను రద్దు పరచులాగున పై పిటిషన్ న్ను వేయగా పలుమార్లు కోర్టు వారి ద్వారా సమన్లు పంపినప్పటికిని మీరు కోర్టు సమన్లు తీసుకొనకుండా ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయుచున్నారనియు కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం తేదీ 12-09-2024 నాటికి వాయిదా వేసి ఉన్నారు. మీరు ఆ రోజు ఉదయం గం॥ 10.30 నిమిషములకు లగాయితు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని మీ వకీల్ ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలుతెలుపుకో వలెను. లేనియెడల పై పిటిషన్ను మీ పరోక్షమున తీర్మానించబడును

**(శ్రీ కోర్టు వారు ఉత్తరువుల ప్రకారం)**

**దరిశి** **పల్లెపాగ ప్రేమ్ కుమార్**
**తేదీ: 06/09/2024** **అడ్వకేట్, దర్శి**
**సెల్ నెంబర్: 9908072700**

---

**గ్రామ పంచాయతీ కార్యాలయము, శింగరాయకొండ**

**టెండరు ప్రకటన**

**ఆర్.ఓ.సి.నెం: 07/2024** **తేది: 06-09-2024**

ప్రకాశం జిల్లా, శింగరాయకొండ మండలములోని శింగరాయకొండ గ్రామ పంచాయతీ నందు 2024-2025 సంవత్సరమునకు ఈ దిగువ తెలిపిన సామానులు సప్లై చేయుటకు సీలు వేసిన టెండర్లు తేది: 18-09-2024 ఉదయం 10.00 గం॥ల నుండి మధ్యాహ్నం 12-00 గం॥ల వరకు పంచాయతీ కార్యదర్శి గారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు స్వీకరించబడును. సీల్డ్ టెండర్లను అదే రోజు మధ్యాహ్నం 3-00 గం॥లకు హాజరయిన టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరవబడును. ఆసక్తి గలవారు ఈ క్రింది వివరముల ప్రకారము టెండరు ధరావత్తు చెల్లించి రశీదును టెండరు షెడ్యూల్‌కి జతపరచవలెను. ధరావత్తు చెల్లించని మరియు సకాలములో రాని టెండర్లు స్వీకరించబడవు. ఏ కారణము చూపకుండానే టెండర్లు వాయిదా వేయుట గానీ లేదా రద్దు పరచుట గానీ పంచాయతీ కార్యదర్శి వారికి అధికారము కలిగియుండును. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | వివరము | ధరావత్తు |
|---|---|---|
| 1. | శింగరాయకొండ గ్రామ పంచాయతీనకు 2024-2025 సంవత్సరమునకు అవసరమైన పి.హెచ్. సామానులు సప్లై చేయుట. | రూ. 2,000/- |
| 2. | శింగరాయకొండ గ్రామ పంచాయతీనకు 2024-2025 సంవత్సరమునకు అవసరమైన పి.డబ్ల్యు.యస్. స్కీము సామానులు సప్లై చేయుట. | రూ. 2,000/- |
| 3. | 2024-2025 సంవత్సరమునకు పి.హెచ్. సిబ్బంది మరియు ఇతర సిబ్బందికి దుస్తులు, కొబ్బరినూనె, సబ్బులు పాదరక్షలు సప్లై చేయుట. | రూ. 2,000/- |
| 4. | శింగరాయకొండ గ్రామ పంచాయతీనకు 2024-2025 సంవత్సరమునకు అవసరమైన స్టేషనరీ సామానులు సప్లై చేయుట. | రూ. 500/- |
| 5. | శింగరాయకొండ గ్రామ పంచాయతీనకు 2024-2025 సంవత్సరమునకు అవసరమైన కరెంటు సామానులు సప్లై చేయుట. | రూ. 2,000/- |

**షరతులు:-**
1. టెండరు దారుల జి.యస్.టి., పాన్ కార్డు, బ్యాంక్ అకౌంటు నంబరు కలిగిన వారు మాత్రమే టెండర్లలో పాల్గొనవలెను.
2. టెండరు దారులు ప్రతి వస్తువుకు బహిరంగ మార్కెట్ ధరలకు అనుగుణంగా మాత్రమే టెండరు వేయవలెను
3. గ్రామ పంచాయతీకి ప్రదానముగా కావలసిన పి.హెచ్. సామానులు సున్నం, బ్లీచింగ్ పౌడర్, ఫినాయిల్ మరియు సోడియం హైపో క్లోరైడ్ మొ॥న వాటికి ఎక్కువ ధరలు కోడ్ చేసి మిగిలిన వాటికి తక్కువ ధరలు కోడ్ చేసి టెండరు పొందుటకు టెండరు దారు ప్రయత్నించుటకు పంచాయతీ అంగీకరించబదు.
4. సరఫరా చేయబడు ప్రతి వస్తువు సరియైన క్వాలిటీ మరియు క్వాంటిటి కలిగి యుండవలెను.
5. రవాణా ఖర్చులు టెండరుదారులై భరించవలెను.
6. సప్లై ఆర్డరు మరియు అగ్రిమెంటుకు అనుగుణంగా టెండరుదారులు వస్తువులను సరఫరా చేయవలసి ఉంటుంది.
7. గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యమును బట్టి పేమెంట్ చెయ్యబడును.
8. టెండరును ఆమోదించుట లేదా తిరస్కరించే అధికారం గ్రామ పంచాయతీకి కలదు.

సం// శ్రీ జె.వి. రామకోటయ్య
పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయతీ, శింగరాయకొండ.

---

పత్రికా ప్రకటన

**మహారాజశ్రీ దర్శి సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో**

**I .A No. 553/2024**
**I.A NO. 346/2024**
**O.S.NO.165/2015**

**BETWEEN:**
కోటా శాంతకుమారి మరియొకరు ...పిటిషనర్స్/వాదులు
**మరియు**
చాగంటి రాంబాబు (DIED) వగైరాలు ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

**TO**
**R6)** చాగంటి శుభవతి భర్త లేట్ రాంబాబు వయసు 59
**R7**) చాగంటి శ్రీరాములు తండ్రి లేట్ రాంబాబు వయసు 40
**R8)** చాగంటి విద్యాసాగర్ తండ్రి లేట్ రాంబాబు వయసు 38
అందరూ వ్యవసాయం, ప్రస్తుత నివాసం ప్లాట్ నెంబర్ 101, ఫస్ట్ ఫ్లోర్, పంతులు మెస్ అపార్ట్మెంట్ దగ్గర, సంతపేట ఒంగోలు టౌన్, ప్రకాశం డిస్ట్రిక్ట్. సెల్ నెంబర్ 7095046837

మీలో R6 కి భర్తన్నూ R7 మరియు R8 కు తండ్రిగారైన చాగంటి రాంబాబు చనిపోయినందున మిమ్ములను పై నెంబర్ దావాలో వారసులుగా అనగా D6 టు D8 గాచేర్చులాగున పిటిషనర్స్ పై నెంబర్ గల పిటిషన్ వేయగా పలుమార్లు కోర్టు వారి ద్వారా సమన్లు పంపినప్పటికిని మీరు కోర్టు సమన్లు తీసుకొనకుండా ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయుచున్నారనియు, కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం తేదీ 12-09-2024 నాటికి వాయిదా వేసి ఉన్నారు. మీరు ఆ రోజు ఉదయం గం॥10.30 నిమిషములకు లగాయితు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని మీ వకీల్ ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలుతెలుపుకోవలెను. లేనియెడల పై పిటిషన్ను మీ పరోక్షమున తీర్మానించబడును

**(శ్రీ కోర్టు వారు ఉత్తరువుల ప్రకారం)**

**దరిశి** **పల్లెపాగ ప్రేమ్ కుమార్**
**తేదీ: 06/09/2024** **అడ్వకేట్, దర్శి**
**సెల్ నెంబర్: 9908072700**

## కొండంత అండగా నిలిచారు..

(మొదటిపేజీ తరువాయి)

నుంచి విశేష స్పందన లభించింది. కలెక్టర్ వాహనం చూడగానే గ్రామస్తులు అక్కడకు చేరుకుని చేతులెత్తి దండం పెట్టారు. మీరు అందించిన సాయం వెలకట్టలేనిదన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సేవకుల్లా యంత్రాంగమంతా మీకోసం పనిచేస్తోందన్నారు. లంక గ్రామాల ప్రజలకు అండగా ఉంటానన్నారు. రేషన్‌షాప్ వద్ద నిత్యవసర సరుకులను గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఆధార్, రేషన్ కార్డులు వరదలో కొట్టుకుపోయాయని చింతమోటు గ్రామస్తులు కలెక్టర్‌కు విన్నవించారు. స్పందించిన కలెక్టర్ రేషన్ కార్డు లేని 20 కుటుంబాలకు నిత్యావసర సరుకులు ఇవ్వాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. ఐదెకరాలలో జామ తోట వేశానని, ఈ క్రాప్‌లో నమోదు కాలేదని కౌలు రైతు చెప్పడంతో తక్షణమే నమోదు చేస్తామని హామీ ఇచ్చారు. పశువులకు దాణా లేక ఇబ్బందులు పడుతున్నామని పశుపోషకులు కలెక్టర్‌కు వివరించారు. బాపట్ల జిల్లాలో 90 రైస్ మిల్లులు ఉండగా వారితో మాట్లాడి 20 టన్నుల పశువుల దాణా కింద తౌడు అందిస్తామని చెప్పారు. సంగం డెయిరీ నుంచి ఒక్కొక్కరికి 25 కేజీలు పశు వుల దాణా వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు.

గృహాలు నష్టపోయిన వారికి తక్షణమే పరిహారం అందిస్తామని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. గహం పూర్తిగా నష్టపోతే రూ.1.25 లక్షలు పరిహారం వస్తుందన్నారు. పెదలంకలో 427 కుటుంబాలు ఉండగా 1276 మంది ప్రజలు జీవనం సాగిస్తున్నారని నష్టపోయిన కుటుంబాలకు సాయం అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. మీ అందరికీ నాణ్యమైన భోజనం, తాగునీరు, అల్పాహారం, బిస్కెట్లు వచ్చాయా.? అంటూ ఆరా తీశారు. పోలేరు వద్ద మురికివాగు దిగువకు వెళ్లకుండా మట్టితో పూడ్చడంతో వరద నీరు గ్రామం నుంచి బయటకు వెళ్లడం లేదని గ్రామస్తులు ఆయన దష్టికి తెచ్చారు. తక్షణమే తొలగించాలని ఆర్డీవోను ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా ఈ నెల పింఛన్ 33 మందికి అందలేదని లబ్ధిదారులు విన్నవించడంతో ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు.

ఓలేరు పల్లెపాలెంలో కష్ణానది వరద ప్రవాహంతో 50 మీటర్ల వెడల్పున 50 ఎకరాలు కోతకు గురయ్యాయని గ్రామస్తులు తెలిపారు. కోతకు గురైన భూములను కలెక్టర్ పరిశీలించారు. నది ఒడ్డున పూర్తిగా దెబ్బతిన్న వల్లభనేని నాంచారమ్మ నాగేశ్వరరావు గహాన్ని పరిశీలించారు. ఆ కుటుంబానికి తక్షణమే నివేశ స్థలం కేటాయించాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. దెబ్బతిన్న మొక్కజొన్న, బొప్పాయి తదితర పంటలను ఆయన పరిశీలించారు. నష్టపోయిన వారందరికీ పరిహారం వస్తుందని భరోసా ఇచ్చారు.

లంకలోని గ్రామస్తులకు అంటువ్యాధులు సంక్రమించకుండా వైద్యాధికారులు నాణ్యమైన వైద్యం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. రేపల్లె మండలం పెనుమూడి వారధి పక్కనే ఉన్న పల్లెపాలెంలో పర్యటించారు. పల్లెపాలెంలో పూర్తిగా నేలకొరిగిన గహాన్ని కలెక్టర్ పరిశీలించారు. మీకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నష్ట పరిహారం ఇస్తామని, నూతన గహ నిర్మాణానికి నగదు ఇస్తామని కలెక్టర్ తెలిపారు. బోట్లు, వలలు దెబ్బతిన్న వారికి పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఆర్డీవో హేలా షారోన్, గహ నిర్మాణ శాఖ పీడీ ప్రసాద్, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ హనుమంతరావు ఉన్నారు.

## దోమల నివారణకు చర్యలు

**ప్రజాశక్తి-పెద్ద దోర్నాల**

చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం. యగ్నిక్ ఆధ్వర్యంలో పెద్ద దోర్నాల అపార్ట్మెంట్ పరిసర ప్రాంతాలలో నీరు నిలువ ఉన్న ప్రాంతాలలో దోమల లార్వా వద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ వదిలారు. అబెట్ ద్రావణాన్ని పిచికారీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ వాతావరణంలో మా ర్పు వల్ల అంటూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాచి చల్లార్చిన నీటినే తాగాలన్నారు. దోమ తెరలు వినియోగించాలన్నారు. తమ ఇంటి పరిసరాల్లో నీరు నిలువ లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ పి.సూర్య కుమారి, సబ్ యూనిట్ ఆఫీసర్ సిహెచ్.రమేష్ బాబు, ఎంఎల్‌హెచ్‌పి ఎన్.సౌజన్య, హెల్త్ అసిస్టెంట్ ఎ.భరత్ భూషణ్, ఎఎన్ఎం కె.నాగలక్ష్మి, ఆశా కార్యకర్తలు వై. రాణి, పి.రానెమ్మ, బాలనాగమ్మ, ప్రావిన్య తదితరులు పాల్గొన్నారు.

### పైరు ధ్వంసాన్ని అడ్డుకున్న

# దళితులపై పెత్తందారుడి దాడి

**ప్రజాశక్తి- పిసిపల్లి**

పైరు ధ్వంసాన్ని అడ్డుకున్న దళితులపై పెత్తం దారుడు దాడి చేసిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. మండల పరిధిలోని మెట్లవారిపాలెం, కోదండ రామపురానికి చెందిన దళితులు కొంత భూమిని సాగు చేసి సోమవారం పైరు వేశారు. ఈ భూమిలోని పైరును మెట్ల వారి పాలెం చెందిన పావులూరు మహేంద్ర అనే పెత్తనందారుడు శుక్రవారం ట్రాక్టర్‌తో ధ్వసం చేసేందుకు ప్రయత్నించాడు. ఈ విషయం గురించి ఎర్రగుంట్ల బాలయ్య మరియు కొందరు యువకులు అక్కడి వెళ్లి తాము సాగు చేసుకున్న పైరును ఎందుకు ధ్వంసం చేస్తున్నావంటూ అడిగారు. పైరు ధ్వంసం చేయకుండా ట్రాక్టర్‌కు అడ్డుగా నిలబడ్డారు. దీంతో ఆగ్రహించిన మహేంద్ర మీకు ఎక్కడ భూమి ఎక్కడుంది అంటూ కులం పేరుతో దూషించాడు. ఆ భూమి తమదేనని నీకేమీ హక్కులు లేవు, మేము సాగు చేసుకుంటున్నామని దళితులు చెప్పారు. అయితే మహేంద్ర వినిపించు కోలేదు. ట్రాక్టర్‌కు అడ్డుగా నిలిచిన ఎర్రగుంట్ల బాలయ్యపై జాకీ రాడ్డుతో మహేంద్ర దాడిచేశారు. బాలయ్య కుడి మోకాలుపై గాయమైంది. మిగతా వారిపై దాడి చేసేందుకు ప్రయత్నించాడు. దీంతో చందు, బాలయ్య, నారాయణ, మార్కండేయులు అనే వారు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు.

**దళితుల పైరును ధ్వంసం చేసిన వ్యక్తిని శిక్షించాలి**

దళితులు సాగు చేసుకుంటున్న భూమిలోని పైరును ట్రాక్టర్‌తో ధ్వంసం చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. పావులూరు మహేంద్ర అనే వ్యక్తి దళితులు సాగు చేసుకున్న పైరును ధ్వంసం చేసేం దుకు ప్రయత్నించినట్లు ఆయన తెలిపారు. పైరు ధ్వంసాన్ని అడ్డుకున్న బాలయ్య, మరి కొంత మందిపై మహేంద్ర దాడి చేసినట్లు తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి దళితులకు న్యాయం చేయాలన్నారు.

### ప్రైవేటు స్కూల్ బస్సు బోల్తా ..

# విద్యార్థులకు తప్పిన ప్రమాదం

**ప్రజాశక్తి-మద్దిపాడు**

స్కూల్ బస్సు అదుపు తప్పి బోల్తా కొట్టిన ఘటనలో విద్యార్థులకు ప్రమాదం తప్పింది. ఈ ఘటన మండల పరిధిలోని వెల్లంపల్లి గ్రామ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం... గుండ్లపల్లి గ్రామంలోని భరత్ పాఠశాలకు చెందిన స్కూల్ బస్సు కొలచనకోట గ్రామంలో విద్యార్థులను ఎక్కించుకొని వస్తుంది. వెల్లంపల్లి గ్రామ సమీపంలోకి వచ్చే సరికి బస్సు అదుపుతప్పి పొలంలోకి దూసుకెళ్లింది. ఈ గమనించిన గ్రామస్తులు వెంటనే బస్సులో ఉన్న పదిమంది విద్యార్థులకు బయటికి తీశారు. బస్సు ప్రమాదం గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియడంతో వారు ఘటనా స్థలం వద్దకు చేరుకున్నారు. చిన్నారులకు ఎలాంటి ప్రమాదమూ జరగక పోవడంతో వారందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఘటనా స్థలాన్ని ఎస్ఐ శివరామయ్య పరిశీలించారు.

## మాగాణికి నీరిచ్చేదెప్పుడో.?

(మొదటిపేజీ తరువాయి)

అందరూ అక్కడే ఉంటున్నారు. దీంతో సాగునీటి వ్యవహారం మరుగున పడింది. రెండేళ్లుగా మాగాణి లేనందున ధాన్యం, పశుగ్రాసం కొరత ఏర్పడింది. బియ్యం ధరలూ పెరిగాయి. ఈ పరిస్థితుల్లో మాగాణి సాగు కీలకం. ఈ ఏడాదీ లేకుంటే రైతులు తీవ్రంగా నష్టపోవడమే కాకుండా ధాన్యం పంటను కోల్పోతాం. ఎకరాకు సగటున 30 బస్తాలు పండే ధాన్యం చేజారినట్లే. ఇలా లక్షల టన్నుల ధాన్యం కోల్పోతాం. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 4.50 లక్షల ఎకరాల్లో సాగర్ ఆయకట్టు ఉంది. ఇందులో 1.99 లక్షల ఎకరాలు మాగాణి సాగు ఉండగా మిగతా ఆయకట్టు ఆరుతడి కింద ఉంది. అయితే ఈ ఏడాది మొత్తం ఆయకట్టులో ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని ఇటీవల కలెక్టర్ అన్సారియా ప్రభుత్వం తరపున ప్రకటన జారీ చేశారు. ఇప్పటికీ అదే నిర్ణయం కొనసాగుతోంది. అయితే రైతులు ఆయకట్టులో మాగాణికి సిద్ధమవుతున్నారు. నీటి కోసం పోరాటాలకు దిగే అవకాశం ఉంది. మంత్రులు ఇద్దరూ దీనిపై దృష్టి సారించాలి. జిల్లాలో మాగాణి సాగుకు నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలి. కృష్ణా బోర్డుపై పెట్టి మౌనం దాల్చారు. దీని వల్ల జిల్లా రైతులతో పాటు ప్రజానీకం నష్టపోతారు. దామాషా ప్రకారం నీటిని తెచ్చుకునే యత్నం చేయాల్సి ఉంది. పాలకపక్ష నేతలు ఈ విషయంలో శ్రద్ధ పెట్టాలి. రిజర్వాయర్ నిండుగా నీరుండీ.. ఇప్పుడు సముద్రం పాలవుతున్నా నీరివ్వలేరా? అంటే ఆలోచించాలి. గతంలో సగం రిజర్వాయర్‌లో నీరున్నా మాగాణికి నీరిచ్చిన సందర్భాలూ ఉన్నాయి. జిల్లా నేతలకు ఈ విషయం తెలియనిది కాదు. ముందు దీనిపై కనీస ఆలోచన చేసే స్థితిలోనూ జిల్లా ప్రజాప్రతినిధులు కనిపించడం లేదు. ఇప్పటికైనా స్పందించి సాగునీటిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి.

## పైప్‌లైన్ పనులు త్వరగా పూర్తి చేస్తాం

**ప్రజాశక్తి-మార్కాపురం**

ప్రజాశక్తి కథనానికి స్పందన

మార్కాపురం మున్సిపాలిటీలో సాగర్ జలాలతో ప్రజల దాహార్తి తీర్చేందుకు పైప్‌లైన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ పనుల్లో జాప్యం జరుగుతోంది. దీనిపై ముందుకు సాగని 'పైప్‌లైన్' అనే శీర్షికతో ప్రజాశక్తి దినపత్రికలో శుక్రవారం కథనం వెలువడింది. ఈ కథనానికి అధికారులు స్పందించారు. త్వరలో పైప్‌లైన్ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఇ.కిరణ్ శుక్రవారం తెలిపారు.

**U/OR 38 rule 5of CPC నోటీసు**

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

**I.A. 214/2022**
in
**O.S.104/2022**

బిట్వీన్:

జాగర్లమూడి వెంకటేశ్వర్లు .... పిటిషనర్

V/s

మాగులూరి పృధ్వి కృష్ణ వగైరాలు..... రెస్పాండెంట్స్

**To**

**R2)** కంచర్ల స్వాతి
D/o మాగులూరి శ్రీనివాసరావు W/o రవితేజ
R/o కారంచేడు గ్రామం, బాపట్ల జిల్లా.

అను మీకు పై నంబరు దావాలోని I.A. 214/2022 లో మీ అడ్రస్ కు అనేకసార్లు నోటీసులు పంపినను చేరక తిరిగి వచ్చుచున్నందున పై అటాచ్మెంట్ పిటిషన్‌లో మీకు ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో పైకోర్టులో వాయిదా ది:11-09-2024 న ఉదయం : 10.30 గం.లకు మీరు స్వయంగా గాని మీ వకీలు ద్వారా గాని హాజరై మి అక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీకోర్టువారు మీ పరోక్షమున తీర్మానించెదరు .

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

**వాయిదా : 11-09-2024**
**పర్చూరు**
**తేదీ : 06-09-2024**

ఇట్లు
**యార్లగడ్డ వెంకటేశ్వరరావు**
అడ్వకేట్, పర్చూరు.
**సెల్: 9985534996**

**దావాసమను**

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

**O.S.104/2022**

బిట్వీన్ :

జాగర్లమూడి వెంకటేశ్వర్లు .... వాది

V/s

మాగులూరి పృధ్వి కృష్ణ వగైరాలు ..... ప్రతివాదులు

**To**

**D2)** కంచర్ల స్వాతి
D/o మాగులూరి శ్రీనివాసరావు
W/o రవితేజ R/o కారంచేడు గ్రామం,
బాపట్ల జిల్లా

అను మీకు అనేక సార్లు ఈ దావా సమన్లు మీ అడ్రస్‌కు పంపిననూ చేరక తిరిగి వచ్చుచున్నందున ఈ పత్రిక ద్వారా తెలియజేయునది ఏమనగా పై నంబరు ప్రోనోటు దావాలో మీకు ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో పై కోర్టులో వాయిదా ది.11-09-2024 న ఉదయం 10: 30 లకు మీరు స్వయంగా గాని మీ వకీలుద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు లేనిచో శ్రీకోర్టువారు మీ పరోక్షమున తీర్మానించెదరు.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

**వాయిదా : 11-09-2024**
**పర్చూరు**
**తేదీ: 06-09-2024**

ఇట్లు
**యార్లగడ్డ వెంకటేశ్వరరావు**
అడ్వకేట్, పర్చూరు
**సెల్: 9985534996**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ. ఏపి - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

**అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)**

**(RULE 6(2) RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)**

**ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహ అబ్లిగెంట్ (లు) : ఋణగ్రహీత(లు) / సహ అబ్లిగెంట్ (లు): 1) శ్రీ దెసు కళ్యాణ్** తండ్రి: శ్రీనివాసులు, 2-1-318, రామాలయం దగ్గర, గద్దలగుంట, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఎపి - 523001. **2) శ్రీమతి దెసు అపర్ణ,** భర్త: దెసు కళ్యాణ్, 2-1-318, రామాలయం దగ్గర, గద్దలగుంట, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఎపి - 523001.

**విషయం : శ్రీ దెసు కళ్యాణ్‌కు చెందిన ఆస్తి, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియావారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.**

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 06.11.2023** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 01.02.2024.** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేది నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది.

కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమెదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ద్వారా ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 06.11.2023** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేది వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. (చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

**షెడ్యూల్ ఆస్తి**

**తనఖా పెట్టబడిన స్థిరాస్తులు వివరాలు క్రింద వివరించబడ్డాయి:**

శ్రీ దెసు కళ్యాణ్, తండ్రి: శ్రీనివాసులు గారి పేరిట ప్రకాశం జిల్లా, ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్, పెల్లూరు, దగ్గర మరియు తూర్పు వైపున ఉన్న ఏరియా ఎన్‌హెచ్-16, పెల్లూరు గ్రామ సర్వే నెం. 245/8 వద్ద మొత్తం 388.40 చ॥గ॥ల విస్తీర్ణంలోని అవిభక్త వాటా 32 చ॥గ॥లు, రెసిడెన్షియల్ ఫ్లాట్ నందు నిర్మించిన "శ్రీ నివాసం" అపార్ట్‌మెంట్ వద్ద 1220 చ॥అ॥లు (ప్లింత్ ఏరియా & కామన్ ఏరియా) నాల్గవ అంతస్తుకి చెందిన ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్-2. **స్థలము హద్దులు : తూర్పు** : 30 అ॥ల వెడల్పు రోడ్డు - 46 అ॥లు; **దక్షిణం** : మంగిశెట్టి కొటేశ్వర రావు గారి ఆస్తి - 76 అ॥లు; **పడమర** : తాళ్ళ సింగయ్య గారి ఆస్తి - 46 అ॥లు; **ఉత్తరం** : గుడికి చెందిన ఆస్తి - 76 అ॥లు. **ఫ్లాట్ హద్దులు : తూర్పు** : శూన్యాకాశము; **దక్షిణం** : శూన్యాకాశము; **పడమర** : కామన్ కారిడార్; **ఉత్తరం** : శూన్యాకాశము.

**తేది : 03-09-2024**
**ప్రదేశం : విజయవాడ**

**అధీకృత అధికారి**
**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

దెబ్బతిన్న బోటును పరిశీలిస్తున్న ఎంఎల్ఎ కొండయ్య

## బోట్లను పరిశీలించిన కొండయ్య

**ప్రజాశక్తి - చీరాల**

మండలంలోని వాడరేవు సముద్ర తీరంలో తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న బోట్లను ఎంఎల్ఎ కొండయ్య శుక్రవారం పరిశీలించారు. సముద్ర తీరం వద్దకు వెళ్లి బాధిత మత్స్యకారులతో మాట్లాడారు. భారీ వర్షంతో ప్రమాద వశాత్తు బోటు దెబ్బతిని అకస్మాత్తుగా సముద్రంలో మునిగిపోయాయి. మరుసటి రోజు మత్స్యకారులు పడవను ట్రాక్టర్ల సాయంతో ఒడ్డుకు తీసుకు రావటంతో పరిశీలించి సంబందిత అధికారులతో మాట్లాడారు. అనంతరం దెబ్బతిన్న మత్యకారుల బిల్డింగును పరిశీలించారు.

ఎత్తిపోతల పథకం ప్రారంభిస్తున్న జెడ్‌పిటిసి

## రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**ప్రజాశక్తి - నిజాంపట్నం**

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య అన్నారు. మండలంలోని అముదాల పల్లిలోని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును స్విచ్ ఆన్ చేసి సాగునీటిని విడుదల చేసి శుక్రవారం పునప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా 700 ఎకరాల భూములకు సాగునీరు అందుతుందని చెప్పారు. కార్యక్రమంలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రెసిడెంట్ మరక సూర్యనారాయణ, పందరబోయిన శ్రీనివాసరావు, పందరబోయిన కృష్ణ, మరక నాగరాజు, నర్రా కృష్ణ, మరక వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అద్దంకి వచ్చిన జబర్‌దస్థ్ కళాకారులు అప్పారావు

## త్వరలో సినిమా చిత్రీకరణ

**ప్రజాశక్తి - అద్దంకి**

పట్టణంలోని బ్రాహ్మణ బజారులో నివాసం ఉంటున్న రాష్ట్ర నూరు భాషా కార్యనిర్వహణ కార్యదర్శి కొటికలపూడి శ్రీను నివాసానికి జబర్దస్త్ ఫేమ్ ఆర్టిస్ట్ అప్పారావు శ్రీను ఇంటిని సందర్శించారు. ఆ వీధిలోని మహిళలు, యువత స్వాగతం పలికారు. అద్దంకి పట్టణం, చుట్టు ప్రక్కల పుణ్యక్షేత్రాలు, దేవాలయాలు, మల్లవరం వద్ద నిర్మించిన డ్యామ్ సందర్శించినట్లు తెలిపారు. త్వరలోనే అద్దంకి పరిసర ప్రాంతాల్లో సినిమా షఉటింగు జరుగు తుందని తెలిపారు. గోపి, బెజవాడ శ్రీను, ఫణి కుమార్, మణికుమార్, హేమంత్, సాయి పాల్గొన్నారు.

## ఎఒ కార్యాలయానికి స్మార్ట్ మీటర్

**ప్రజాశక్తి - అద్దంకి**

ప్రభుత్వ కార్యాలయాల్లో శుక్రవారం స్మార్ట్ మీటర్లు బిగించారు. తొలుత వ్యవసాయ కార్యాలయంలో ఇంజనీర్ నల్లూరి మస్తానరావు పర్యవేక్షణలో విద్యుత్ సిబ్బంది స్మార్ట్ మేటర్ బిగించారు. త్వరలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎఈ శివప్రసాద్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# వరద బాధిత ప్రాంతాల్లో ఏలూరి పర్యటన

**ప్రజాశక్తి - మార్టూరు రూరల్**

వరద బాధితులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఏలూరి

ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉండటం రాష్ట్ర ప్రజలకు వరమని ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు అన్నారు. ప్రజలు కష్టాల్లో ఉంటే తన కష్టంగా భావించి వెన్నంటే ఉంటాడని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలను ఎదురు కోవడంలో ఆయనకు సాటిలేరని పేర్కొన్నారు. నాలుగవ రోజు సైతం విజయవాడలో వరద పరిస్థితిని సమీక్షిస్తూ ప్రజలకు ఆహారం, మంచినీళ్లు అందిస్తూ కష్టాలు తెలుసుకుంటున్నారని అన్నారు. వరద నీటిని బయటకు పంపేలా కాలువల్లో పూడికలు తీయించేందుకు అధికారులను సమన్వయం చేస్తున్నారని అన్నారు. పలువురు తెలుగుదేశం నాయకులు వరద బాధితులకు విరాళాలను ఏలూరికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకునేందుకు చంద్రబాబు తనకున్న అపార అనుభవంతో పటిష్ట చర్యలు తీసుకున్నారని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలవకుండా కంటి మీద కునుకు లేకుండా ప్రజలతోనే ఉన్నారని పేర్కొన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు దొరకడం అదృష్టం అన్నారు. ప్రజలకు తానున్నాననే భరోసా ఇస్తూ వరదను సమర్థవంతంగా ఎదుర్కొన్నరని అన్నారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. దాతలు స్పందన అనూహ్యమని అన్నారు. కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు ముందుకు రావాలని కోరారు. వరద బాధితులకు ఎంఎల్ఎ ఏలూరి అండగా నిలిచారు. గత ఐదు రోజులుగా సీతార నగర్, విద్యాధరపురం ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. స్వయంగా లక్ష మందికి ఆహారం, వాటర్ బాటిల్స్ అందించారు. పాలు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ఏలూరి పిలుపుతో ఎన్నారై టిడిపి ఆధ్వర్యంలో 50వేల మందికి ఆహారం అందజేశారు.

# నష్టపోయిన రైతులకు తక్షణ సాయం

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**

అద్దేపల్లి బాడవ పొలాలు పరిశీలిస్తున్న ఆనందబాబు

నీట మునిగిన వరి పొలాలను నమోదు చేసుకుని రైతులకు తక్షణ సాయం అందించనున్నట్లు శాసన సభ్యులు ఆనందబాబు తెలిపారు. అద్దేపల్లి బాడవ పొలాల్లో నేటికీ వర్షపు నీరు చెరువులను తలపిస్తున్న దృశ్యాలను ఆయన పరిశీలించారు. రైతులు తమ కష్టాలను ఆయన దృష్టికి తెచ్చారు. బాడవ పొలాలు ప్రతి ఏట ఏకొద్దిపాటి వర్షం కురిసిన మునిగిపోతున్నాయని అన్నారు. వర్షపు నీరు మళ్ళించాల్సిన మురుగు కాలువ పూడిపోయి గుర్రపు డెక్క పెరిగి నీరు వెళ్లే మార్గం లేక ప్రతి ఏట పంటలు దెబ్బతిని నష్టపోతున్నామని వాపోయారు. గత ఐదేళ్లుగా వైసీపీ పాలనలో మురుగు కాలువలు, పంట కాలువలు పార మట్టి తీసిన దాఖలాలు లేవని అన్నారు. దీంతో నేడు వారం రోజులు గడిచిన వర్షపు నీరు వెళ్లే పరిస్థితి లేదని అన్నారు. నీరు తగ్గుముఖం పట్టిన అనంతరం మురుగు కాలువల్లో గుర్రపు డెక్క తొలగించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, ఎడ్ల జయశీలరావు, కుక్కల వెంకటేశ్వరరావు, అబ్దుల్లా బేగ్, బట్టు మల్లికార్జునరావు, వై కరుణ శ్రీనివాసరావు, కనపర్తి సుందర్రావు, లెనిన్, ఎఒ జి మీరయ్య పాల్గొన్నారు.

# కొమ్మినేనివారిపాలెం వాసి అవయవ దానం

**ప్రజాశక్తి - పంగులూరు**

మరణించిన వెల్లలచెరువు చంద్రశేఖర్ (ఫైల్)

ఒక వ్యక్తి మరణించినా అతని అవయవాలను మరో ఐదుగురుకి దానం చేసి వారికి జీవితాన్ని ప్రసాదించవచ్చు. అది ఆ మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యుల సహకారం, మనోధైర్యంపై ఆధారపడి ఉంటుంది. అలాంటి మనోధైర్యాన్ని చెన్నైలో మరణించిన వెల్లలచెరువు చంద్రశేఖర్ భార్య కుసుమాంజలి ప్రదర్శించారు. తన భర్త ప్రమాదవశాత్తు మరణించినా మనోధైర్యాన్ని గుండెల్లో నింపుకొని భర్త శరీర అవయవాలను దానం చేసి మరో ఐదుగురికి జీవితాన్ని ప్రసాదించాలని భావించారు. దానమిచ్చేందుకు ముందుకు వచ్చారు. బల్లికురవ మండలంలోని కొమ్మినేనివారి పాలెంకు చెందిన వెల్లలచెరువు చంద్రశేఖర్ (35) చెన్నైలోని సిటీ బ్యాంకులో సాఫ్ట్వేర్ ఇంజనీరుగా పని చేస్తున్నాడు. గత నెల 29న పట్టణంలోని కోవెలకు వెళుతు డివైడర్ను దాటుతున్న సమయంలో ద్విచక్ర వాహనాలు రెండు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో చంద్రశేఖర్ తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే కుటుంబ సభ్యులు అతనిని చెట్టినాడులోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చేర్పించారు. తలకు బలమైన గాయం కావడంతో ఐసీయులో చేర్పించారు. అనంతరం కోమాలోకి వెళ్లిన చంద్రశేఖర్ గురువారం మరణించారు. డాక్టర్లు బ్రెయిన్ డెడ్‌గా నిర్ధారించారు. అతని అవయవాలను దానమిచ్చేందుకు కుటుంబ సభ్యులను సంప్రదించగా అతని భార్య కుసుమాంజలి ముందుకు వచారు. చంద్రశేఖర్ అవయవాలను డాక్టర్లు సేకరించారు. మరణించిన చంద్రశేఖర్ మృతదేహాన్ని చెన్నై నుండి శుక్రవారం రాత్రి కొమ్మినేని వారి పాలెం తీసుకొస్తున్నారని, శనివారం ఉదయానికి గ్రామానికి చేరుకుంటుందని బంధువులు తెలిపారు.

# పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

**ప్రజాశక్తి - రేపల్లె**

చెక్కు అందజేస్తున్న అనగాని శివప్రసాద్

ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరంలాంటిదని మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. కైతేపల్లి గ్రామానికి చెందిన మేడికొండ వర్షిత అనారోగ్యంతో బాధపడుతుంది. ఆమె వైద్య ఖర్చుల విషయాన్ని మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లడంతో వైద్య ఖర్చులుకు రూ.1.50 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి లెటర్‌ను వర్షితకు శివప్రసాద్ శుక్రవారం అందజేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడు తున్నట్లు తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతో మంది పేదలకు వైద్యం అందించి ఆదుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు వడ్డీ లక్ష్మోజి, ధర్మతేజ, తెలుగు యువత నాయకులు కొలసాని రాము, తెలుగుదేశం ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎం అంకాలు, వర్షిత తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జెసి ప్రకాష్‌జైన్‌ను కలిసిన ప్రభాకర్

## జెసిని కలిసిన ఆళ్లమూడి ప్రభాకర్

**ప్రజాశక్తి - కొల్లూరు**

జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన 2020 బ్యాచ్ ఐఎఎస్ అధికారి ప్రకాష్ జైన్‌ను మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి అంబేద్కర్ చారిటబుల్ ట్రస్ట్, ఎస్సీ, ఎస్టీ అధికారుల ఫోరం కోఆర్డినేటర్ ఆళ్ళమూడి ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు.

కాలువలను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ కొండయ్య

## కాలువల పనులు సత్వరమే చేయాలి

**ప్రజాశక్తి - చీరాల**

భారీ వర్షాల కారణంగా కాలువల్లో నీరు అధికంగా వస్తున్నందున ఎలాంటి ప్రమాదం జరగకుండా ఇరిగేషన్ అధికారులు మరమ్మత్తు పనులను వెంటనే చేయాలని ఎంఎల్ఎ కొండయ్య అన్నారు. మండలంలోని వాడరేవు నుండి విజయలక్ష్మిపురం మార్గంలో కాలువ లాకులపే శుక్రవారం పరిశీలించారు. అధికారులు తక్షణమే మరమ్మత్తు పనులు చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చేయాలని ఆదేశించారు. కాలవలో వర్షపు నీరు పారదలకు లాకులు వద్ద అడ్డంగా ఉన్న గుర్రపు డెక్కను తొలగించాలని చెప్పారు.

బాధితులకు భోజనాలు అందిస్తున్న రాఘవేంద్రరావు

## భోజనాలు అందజేస్తున్న వేములపల్లి

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**

వరదల కారణంగా సర్వం కోల్పోయి కష్టాల్లో ఉన్న బాధితులకు అండగా తామున్నా మంటూ లంక గ్రామాలకు చెందిన వేములపల్లి రాఘవేంద్రరావు ప్రజలకు భోజన సదుపాయాలు, త్రాగునీటిని అందించి దాతృత్వాన్ని చాటు కుంటున్నారు. లంక గ్రామాల ప్రజలకు భోజనం, మంచినీరు అందించారు. ప్రతిరోజు 600 మందికి నిత్యవసర సవకులు పంపిణీ చేస్తున్నారు. వరదాటికి నష్టపోయిన ప్రజలకు తనకు చేతనైన సహాయం చేస్తానని తెలిపారు. బాధితులకు చేస్తున్న సహాయాన్ని తన తల్లిదండ్రులకు చేసిన సేవలాగానే తానుకూడా గ్రామంలో ప్రతి కుటుంబానికి వచ్చిన ఆపదను తీరుస్తానని భరోసాని ఇచ్చారు.

## ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

**ప్రజాశక్తి - మేదరమెట్ల**

ఎస్ఐ మహమ్మద్ రఫీ

వినాయక విగ్రహ ప్రతిష్ట, పూజా కార్యక్రమాలు, నిమజ్జన తేదీలు, ఏ ప్రాంతంలో నిమజ్జనం చేస్తారనే విషయాలను పోలీసులకు తెలిపి అనుమతి పొందాలని ఎస్ఐ మహమ్మద్ రఫీ, కోరిసపాడు ఎస్ఐ బి సురేష్ బాబు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా ఊరేగింపులు, సంబరాలు చేసుకోవచ్చని అన్నారు. శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు.

వారం రోజులుగా

# వరి పొలాలు నీటిలోనే..

## వరద ప్రభావంతో దెబ్బతింటున్న వాణిజ్య పంటలు

వర్షాలకు నీట మునిగి చెరువులా మారిన వరి పొలాలు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

వారం రోజుల క్రితం కురిసిన భారీవర్షానికి ముంపునకు గురైన వరి పొలాలు నేటికీ నీటిలోనే మునిగిపోతున్నాయి. ఎన్నడూ లేని విధంగా కురిసిన అతి భారీ వర్షానికి మెరకలు పల్లాలు లేకుండా అన్ని ప్రాంతాల్లో రైతులు సాగు చేసిన వరి పంట నీట మునిగింది. దీనిలో మెరక ప్రాంతంలో ఉన్న వరి పైరు వర్షపు నీటి నుండి బయటపడినప్పటికీ పల్లపుప్రాంతంగా ఉన్న పొలాల్లో నేటికీ నీరు బయటకు వెళ్లే మార్గం లేక.. పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. ముఖ్యంగా భట్టిప్రోలు, అద్దేపల్లి, మరియు పల్లికోన, రాచూరు, ఒంటి గ్రామాల్లో వందలాది ఎకరాలను పైరు నీట మునిగి నేటికీ నీరు తగ్గక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అద్దేపల్లి, ఐలవరం మరియు చెరుకుపల్లి మండలం కనగాల, గూడవల్లి గ్రామాల పరిధిలో వందల ఎకరాలు నీటిలో తేలియాడుతున్నాయి. ముఖ్యంగా ఈ గ్రామాల్లో వర్షపు నీరు బయటకు తరలించే మురుగు కాలువ పూర్తిగా గుర్రపు డెక్కతో నిండిపోవడం వల్ల నీరు వేగంగా బయటకు ప్రవహించే మార్గం లేక నిలబడిపోయి ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 216 జాతీయ రహదారి నిర్మాణం కాకముందు వర్షపు నీరు పొలాల గట్లు మునిగిపోయి.. మురుగు కాల్వకు చేరేవి. కానీ రహదారి నిర్మాణం జరగడంతో రోడ్డు నీటిప్రవాహానికి అడ్డుగా ఉండటంతో అక్కడక్కడ ఉన్న తూములు కాలువల ద్వారా మాత్రమే ప్రవహించాల్సి ఉండటంతో ఇంత భారీ మొత్తంలో నిలబడిన వర్షపునీరు బయటకు వెళ్లే మార్గం లేక పంట పొలాలను ముంచెత్తిందని ఆ ప్రాంత రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం నీటమునిగిన వందలాది ఎకరాలలో ఉన్న వరిపైరు పూర్తిగా దెబ్బతింటుందని, దీని స్థానంలో మరోమారు సాగు చేయటానికి కూడా వరినారు అందుబాటులో లేదని, ఏమి చేయాలో దిక్కుతోచక కొట్టుమిట్టాడుతున్నామని వాపోతున్నారు. అధికారులు పంట నష్టం నమోదు చేసుకుని నష్టపరిహారం అందించడానికి కూడా నీరు ఇప్పట్లో తగ్గే పరిస్థితి కనిపించడం లేదని అంటున్నారు.

**దెబ్బతింటున్న వాణిజ్య పంటలు**

వరదల కారణంగా కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లోని లంక గ్రామాల రైతులు సాగు చేసిన వాణిజ్య పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వరద నీరు తగ్గుముఖం పట్టడంతో నీట మునిగిన పసుపు, కంద, అరటి వంటి పంట పొలాలు నేల వాలిపోతున్నాయి. సుమారు ఈ రెండు మండలాల్లో 22 గ్రామాల్లో వరి పైరు పూర్తిగా దెబ్బతిని ఎనిమిది వేల ఎకరాలలో వాణిజ్య పంటలు చేతికందే పరిస్థితులు లేవు. పెట్టిన పెట్టుబడులు కూడా పూర్తిగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో నెల రోజుల్లో చేతికి అందుతుందనుకున్నా కంద పంట కూడా వరద పాలు కావడంతో దిక్కుతోచని స్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. వాణిజ్య పంటలు సాగు చేయడమంటే రైతులకు అధిక ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. పసుపు, కంద పంటలకు లక్షలాది రూపాయలు వెచ్చించాల్సి వస్తుంది. ఇప్పటికే పసుపు పంటకు కౌలుతో కలిపి ఎకరాకు రెండు లక్షల వరకు, కంద పంటకు రూ.మూడు లక్షలకు పైగా ఖర్చు చేశామని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం అందించే అరకొర సహాయం వాణిజ్య పంటలకు ఏమాత్రం సరిపోయే పరిస్థితి లేదని, ప్రభుత్వం ఎంత గ్రామాల రైతుల ఇబ్బందులను దష్టిలో ఉంచుకొని మరో సాగు చేయడానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు ప్రభుత్వం అందించి.. ఆదుకోవాలని కోరుతున్నారు.

# ఆర్థిక స్వావలంబనకు సుస్థిర వేదిక

## జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జె.రవితేజ యాదవ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

'స్టార్ట్ యువర్ బిజినెస్' కార్యక్రమం మహిళల ఆర్థిక స్వావలంబనకు ఓ సుస్థిరమైన వేదిక అని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జె.రవితేజయాదవ్ తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల కోసం స్టార్ట్ యువర్ బిజినెస్ కార్యక్రమాన్ని ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్నారు. ఒంగోలు ప్రభుత్వ ఐటిఐ (బాలికలు) మూడో రోజు శిక్షణలో భాగంగా మహిళలు స్వయం ఉపాధి మార్గంలో ముందడుగు వేయడానికి వీలుగా వివిధ వ్యాపార మార్గదర్శకాలు, శిక్షణలను తెలియజేశారు. రవితేజ యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలు స్వయంఉపాధి వైపు అడుగులు వేయడం అత్యవసరమన్నారు. ఈ రకమైన శిక్షణా కార్యక్రమాలు వారికి సాంకేతిక పరిజ్ఞానం, మార్కెట్ జ్ఞానం అందిస్తాయన్నారు. రూడ్ సెట్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ స్వయంఉపాధి అనేది మహిళల సవాలుగా మారిందని, అలాంటి పరిస్థితుల్లో, ఈ రకమైన కార్యక్రమాలు వారికి ప్రేరణగా నిలుస్తాయన్నారు. స్టెప్ మేనేజర్ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ వివిధ స్వయం సహాయక సమూహాల మహిళలు పాల్గొని, వ్యాపార మెళకువలు నేర్చుకొని, తమ అభ్యుదయానికి అవసరమైన శిక్షణను పొందాలన్నారు. ఇటువంటి అవకాశాలను మహిళలు సద్వినియోగపరచుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ బాషా, మహిళలు పాల్గొన్నారు.

# వరద బాధితుల కోసం రూ.50 వేల విరాళం

ప్రజాశక్తి-కొండపి

తహశీల్దార్ మురళికి విరాళం అందజేస్తున్న రామయ్యచౌదరి, కళాశాల సిబ్బంది

విజయవాడ వరద బాధితుల కోసం కొండపి ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు కలిసి కొండపి పట్టణంలో విరాళాలు సేకరించారు. కళాశాల ప్రిన్సిపాల్ యం.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కొండపి పట్టణంలో సేకరించిన రూ.47,136, ప్రిన్సిపల్ సొంతంగా ఇచ్చిన రూ.2,864 కలిపి మొత్తం రూ.50 వేలు వచ్చాయి. ఈ విరాళాన్ని కళాశాల సిబ్బంది మాజీ ఏయంసి చైర్మన్ జె.రామయ్యచౌదరి ద్వారా తహశీల్దార్ మురళికి అందజేశారు.

# వినాయక విగ్రహాల ధరలు పైపైకి..

- గత ఏడాది కంటే రూ.5 వేల నుంచి రూ.16 వేలు పెంపు
- ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ విగ్రహాల వైపే మొగ్గు
- పలు చోట్ల మట్టి విగ్రహాలు ఉచితంగా పంపిణీ

పార్వతీపరమేశ్వరులతో వినాయక విగ్రహం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వినాయక చవితిలో ప్రధాన ఆకర్షణగా నిలిచే విఘ్నేశ్వర విగ్రహాల ధరలకు రెక్కలొచ్చాయి. విగ్రహాల ధరలు ఏకంగా 20-40 శాతం పైగా పెరిగిపోయాయి. ఒక్కో విగ్రహం ధర రూ.5 వేల నుంచి 15 వేల వరకు పెరిగాయి. ధరలను చూసి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. పండుగ కావటంతో విధిలేని పరిస్థితులలో కొనాల్సిన పరిస్థితి ఏర్పడింది.

వినాయక చవితి దేశ ప్రజలందరూ సంతోషంగా జరుపుకునే పండుగ. కుల, మతాలకు అతీతంగా, చిన్నా, పెద్ద తేడా లేకుండా ఆనందోత్సాహాలతో నిర్వహించే వేడుక. 9 రోజుల పాటు వినాయకునికి పూజలు నిర్వహించి అనంతరం నిమజ్జనం చేస్తారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో తయారు చేసే పెద్ద విగ్రహాల వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారు. వినాయక విగ్రహాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. 8 అడుగుల వినాయక విగ్రహం ధర ప్రస్తుతం రూ.25 వేలు పలుకుతోంది. గత ఏడాది ఇదే విగ్రహం 20 వేలకు లభించింది. 10 అడుగుల వినాయక విగ్రహం ధర రూ.27-30 వేలు పలుకుతోంది. ఇదే విగ్రహం గత ఏడాది 23 వేల నుంచి 25 వేలలో లభించింది. ఒంగోలు నగరం ద్వారకా నగర్‌లో ఏర్పాటు చేసిన 14 అడుగుల వినాయక విగ్రహం ధర రూ.1,23,000లుగా ఉంది. ఈ విగ్రహాన్ని హైదరాబాద్ నుంచి దిగుమతి చేసుకున్నారు. గత ఏడాది ఇదే విగ్రహం సుమారు లక్ష రూపాయలకు వచ్చినట్లు నిర్వాహకులు చెబుతున్నారు. 20 అడుగుల వినాయక విగ్రహం ధర రూ.40 వేలు పైమాటే. ప్రజల నమ్మకాన్ని దృష్టిలో ఉంచుకొని వ్యాపారుల విగ్రహాల ధరలను ఆమాంతం పెంచటం గమనార్హం. మెటీరియల్ ధరలు పెరగటమే విగ్రహాల ధరలు పెంపుదలకు కారణమని వ్యాపారులు చెబుతున్నారు.

**పూజా సామాగ్రి ధరలు పెరుగుదల**

వినాయక చవితి పండుగలో పూజకు అత్యంత ప్రాధాన్యత ఉంటుంది. వినాయకుని వివిధ పండ్లు, పూలు ఉపయోగించి పూజ చేస్తుంటారు. వీటి ధరలు సైతం పెరిగిపోయాయి. పత్రి, దబ్బా, గరిక, మామిడి ఆకులు, నిమ్మ, దానిమ్మ, మారేడు, మల్లి, జాజి, వెలగ పండ్లు, పాలవెల్లి, వినాయక ఛత్రం, పలు రకాల పండ్లు, జిల్లేడు, అన్ని రకాల పూలతో పూజిస్తారు. గతంలో పూజా సామాగ్రి రూ.100లలో లభిస్తుంటే ఆ ధరలు సైతం రెట్టింపు అయ్యాయి. పూలు, పండ్ల ధరలు సైతం ఆమాంతం పెరిగిపోవటంతో విధిలేని పరిస్థితులలో ప్రజలు కొంటున్నారు.

**భారీ మట్టి విగ్రహాల ఏర్పాటు**

పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని పలువురు గణేష్ మండల నిర్వాహకులు భారీ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. ఒంగోలు నగరం పత్తివారివీధిలో 35 అడుగుల మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. 10 మంది కళాకారులు 10 రోజుల పాటు శ్రమించి ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఒంగోలు నగరంలోని గోపాల నగరం, సమతానగర్, సుజాత నగర్, కోర్టు సెంటర్, గద్దలగుంట, మామిడిపాలెం, ద్వారకానగర్, రాంనగర్, హౌసింగ్ బోర్డు కాలనీలలో పర్యావరణ హిత వినాయకులు(మట్టి విగ్రహాలు, కొబ్బరి కాయలతో తయారుచేసినవి) ఏర్పాటు చేయటం విశేషం. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ సంస్థ, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు.

ఒంగోలు, సమతానగర్‌లో 1200 టెంకాయలతో రూపొందించిన వినాయక విగ్రహం

**తరలిన గణనాథులు**

కొండపి: వినాయకచవితి పండుగ సందర్భంగా గణనాథుడి విగ్రహాలను గ్రామాలకు తరలించారు. ఈ సందర్భంగా విగ్రహాల తయారీ కేంద్రం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. కొండపితో పాటు మర్రిపూడి, జరుగుమల్లి, పొన్నలూరు, సంతనూతలపాడు, చీమకుర్తి మండలాల్లోని గ్రామాలకు చెందిన విగ్రహాల కొనుగోలుదారులు తాము ముందుగా బుక్ చేసిన విగ్రహాలను ట్రాక్టర్లపై ఎక్కించుకుని తీసుకెళ్లారు. ఒక్కొక్క విగ్రహం ధర రూ.10 వేల నుంచి రూ.35 వేల వరకు పలికింది. వాటిని రంగులు చల్లుకుంటు, యువకులు బాణసంచా కాలుస్తూ గ్రామాలకు తరలించారు. దీంతో కొండపిలో ఒక్క తిరునాళ్ల వాతావరణం సంతరించుకుంది. దీంతో పాటు భక్తులు నేటికాలంలో పత్రికను సైతం తిరిగి తెచ్చుకోలేని పరిస్థితులు ఏర్పడటంతో వాటిని సైతం మార్కెట్లో రెడిమేడ్‌గా అమ్మకాలు జరుపుతుంటే కొనుగోలు చేస్తున్నారు.

**500 మట్టి వినాయకులు పంపిణీ**

కొండపిలో ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 500 మట్టి వినాయక ప్రతిమలను శుక్రవారం నాడు పేదలకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ ఫౌండేషన్ యువతను ప్రజలు అభినందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కొండపిలో మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న దృశ్యం

## లారీ ఢీకొని వ్యక్తి మృతి

**ప్రజాశక్తి - మార్టూరు రూరల్**

జాతీయ రహదారిపై రోడ్డు దాటుతున్న వ్యక్తిని లారీ ఢీకొన్న ప్రమాదంలో అక్కడిక్కడే మృతి చెందిన ఘటన స్థానిక ప్రభుత్వ వైద్యశాల ఎదురుగా శుక్రవారం చోటు చేసుకుంది. ప్రకాశం జిల్లా సంతనూతలపాడుకు చెందిన షేక్ కాలేషావలి మార్టూరులోని బంధువుల ఇంటికి వచ్చి తిరిగి ఒంగోలు వెళ్ళడానికి రోడ్డుపై నిలబడి ఉండగా అతివేగంగా వెళుతున్న లారీ ఢీకొంది. ప్రమాదంలో కాలేషావలి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం అనంతరం ఢీ కొట్టిన లారీ ఆపకుండా వెళ్ళిపోయింది. స్థానికులు స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. ఎఎస్ఐ అహమ్మద్ బాషా ఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుడి వద్ద ఉన్న ఫోన్ ఆధారంగా బంధువులకు సమాచారం అందించారు. మృత దేహాన్ని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోస్ట్ మార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. ప్రమాదం జరిగిన కొద్దిసేపటికి ఢీ కొట్టిన లారీ డ్రైవర్ పోలీసు స్టేషన్‌కు లారీతో సహా వచ్చి లొంగిపోవడం గమనార్హం. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ తెలిపారు.

## రోడ్డు మార్జిన్‌లోకి దూసుకెళ్లిన కారు

**ప్రజాశక్తి - అద్దంకి**

అద్దంకి – మెదరమెట్ల రోడ్డు నామ్ ఎక్స్‌ప్రెస్ వే బలరామకృష్ణపురం సమీపంలో కారు రోడ్డు మార్జిన్లోకి దూసుకెళ్లింది. బొడ్డువానుపాలెం నుండి అద్దంకి వస్తున్న సమయంలో బలరామకృష్ణ పురం సమీపంలో ఒక్కసారిగా మేకల మంద రోడ్డుపైకి రావడంతో సడన్ బ్రేక్ వేయడంతో వెనుకే వస్తున్న లారీ కారును ఢీ కొట్టింది. దీంతో కారు రోడ్డు మార్జిన్లోకి దూసుకువెళ్ళింది. ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వారంతా క్షేమంగా బయటపడ్డారు. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో తిరిగి గ్రామానికి చేరుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

డ్రోన్‌తో మందులు పిచికారి చేస్తున్న దృశ్యం

## వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు

**ప్రజాశక్తి - పంగులూరు**

డ్రోన్ టెక్నాలజీతో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతుందని ఎఒ డి సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని ముప్పవరంలో వినుకొండ శ్రీను పొలంలో డ్రోన్‌తో మినుములో పురుగు మందులు పిచికారి చేశారు. డ్రోన్ టెక్నాలజీ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిందని అన్నారు. విత్తనాలు చల్లుకోవడం, ఎరువులు, పురుగు మందులు పిచికారీ చేయడం, పంటల అంచనా, పంటలకు అందించాల్సిన పోషకాలు అందించడంతోపాటు అనేక అంశాల్లో ప్రయోజన కరంగా మారిందని అన్నారు. ధరలు పెరిగడంతో నష్టపోతున్న రైతులకు డ్రోన్ టెక్నాలజీ ఊరట కలిగిస్తుందని అన్నారు. మందులు పిచికారీకి ఐదుగురు కూలీలు చేసే పనిని డ్రోన్ ఒకటే చేస్తుందని చెప్పారు.

## 10న పర్చూరులో జాబ్‌మేళా

**ప్రజాశక్తి - పర్చూరు**

ఈనెల 10న స్థానిక బిఎఆర్ జూనియర్ కళాశాల్లో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు నైపుణ్య అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి తమ్మాజీరావు శుక్రవారం తెలిపారు. గోదావరి కో ఆపరేటివ్ సొసైటీ, కృష్ణపట్నం పోర్ట్, రాయల్ మెరైన్, రిలయిన్స్ ట్రెండ్స్, కళ్యం టెక్స్‌టైల్స్ కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. 120కిపైగా ఖాళీలు ఉన్నాయని తెలిపారు. విద్యార్హతలు, నైపుణ్యాన్ని బట్టి నెలకు రూ.10వేల నుండి రూ.20వేల వరకు ఉంటుందని పేర్కొన్నారు. ఎస్ఎస్సి, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, బిటెక్, డిప్లొమా, బిఎస్సి (కెమిస్ట్రీ), ఎంఎస్సి (కెమిస్ట్రీ), ఎంబిఏ, పిజి చదివిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. 18 నుండి 35ఏళ్ల మధ్య వయస్సు కలిగిన యువతీ, యువకులు నేరుగా ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు. 6302764962, 7981443777 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## పౌష్టికాహారంతో మంచి ఆరోగ్యం

**ప్రజాశక్తి - పంగులూరు**

పుష్టికరమైన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యం కాపాడుకోవచ్చని ఐసిడిఎస్ కొరిశపాడు ప్రాజెక్టు సిడిపిఒ కృష్ణకుమారి అన్నారు. పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా మండలంలోని జాగర్లమూడి వారిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. గర్భవతులు, బాలింతలు, పిల్లలు పుష్టికరమైన ఆహారాన్ని తీసుకోవాలని చెప్పారు. మంచి ఆహారం తీసుకోవడం వలన పుట్టే బిడ్డలు ఆరోగ్యవంతంగా పుడతారని చెప్పారు. బిడ్డలను ఆరోగ్యవంతంగా కాపాడుకునేందుకు బాలింతలకు మంచి ఆహారాన్ని ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు బలవర్ధకమైన పాలు ,గుడ్లు, బాలామృతం వంటి పుష్టికరమైన ఆహారాన్ని అందిస్తున్నామని చెప్పారు. ఆరోగ్యవంతమైన ఆహారం ఇస్తున్నామని చెప్పారు. పిల్లల ఆరోగ్యంపై కూడా పర్యవేక్షణ జరుగుతుందని అన్నారు. ముప్పవరం సెక్టార్ సూపర్వైజర్ పద్మజ, అంగన్‌వాడీ కార్యకర్తలు సుజాత, అనిత, శ్రీలక్ష్మి, సుమలత పాల్గొన్నారు.

వేటపాలెంలో పౌష్టికాహార అవగాహన

**చీరాల :** పౌష్టికాహారం తీసుకోవడం వల్ల తల్లులు ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తారని అంగన్‌వాడీ సూపర్వైజర్ తబిత అన్నారు. పట్టణంలోని శాంతినగర్, శృంగారపేట అంగన్‌వాడి కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవం సందర్భంగా అవగాహన కల్పించారు. గర్భవతులు, బాలింతలు రక్తహీనత బారిన పడకుండా పోషకాహారం తీసుకోవాలని అన్నారు. బిడ్డ, తల్లి క్షేమంగా ఉండాలని అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఎలిజిబెత్ రేఖా, సులోచన, సంధ్య, ఉమా, లత, అనిత, ఎసిడిపిఒ ఎం సుచరిత, సూపర్వైజర్ కుముద్వతి, ఎఎన్ఎం కుమారి, అంగనవాడి కార్యకర్తలు ఎం రాజారాణి, రుక్మిణి పాల్గొన్నారు.

**వేటపాలెం :** పుట్టిన ప్రతి బిడ్డకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ సజ్జా పుష్పవల్లి తెలిపారు. వేటపాలెం సెక్టార్లలో పౌష్టికాహార మాసోత్సవ సందర్భంగా ఆమె అవగాహన కల్పించారు. పుట్టిన ప్రతి బిడ్డకు ఆరు మాసాల వరకు తల్లి పాలు పట్టాలని అన్నారు. బిడ్డ పెరిగే కొద్ది అన్ని రకాల విటమిన్లతో కూడిన ఆహారాన్ని అందించాలని అన్నారు.

## ప్రతి ఆరు నెలలకూ వైద్యపరీక్షలు చేయించుకోవాలి

**ప్రజాశక్తి - రేపల్లె**

రక్త పరీక్షలతో అనేక అంతర్లీన అనారోగ్య సమస్యలను ముందుగానే గుర్తించవచ్చని పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వసంతం వీరరాఘవయ్య అన్నారు. స్థానిక ఎల్ఐసి కార్యాలయంలో శుక్రవారం జరిగిన 68వ భీమా వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా ఇన్ఫెక్షన్ సోకినప్పుడు లక్షణాల ఆధారంగా వైద్యులు కొన్ని రక్త పరీక్షలకు సిఫార్సు చేస్తుంటారని అన్నారు. పరీక్ష ఫలితాల ఆధారంగా చికిత్స అందిస్తారని తెలిపారు. అందుకోసం క్రమం తప్పకుండా ప్రతి ఆరు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకుని ఏ విధమైన శారీరక రుగ్మతలు లేవని నిర్ధారించుకోవాలని సూచించారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఈ పద్ధతి పాటిస్తున్నారని తెలిపారు. అభివృద్ధి చెందుతున్న మన దేశంలో ఇప్పటికీ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ, అజాగ్రత్తగా ఉంటున్నారని అన్నారు. ఈ వైద్య శిబిరాన్ని ఎల్ఐసి స్టాఫ్, ఏజెంట్లు కొరకు బ్రాంచ్ మేనేజర్ జి ఉమామహేశ్వరరావు ఏర్పాటు చేశారు. అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ కెఎస్‌డివి ప్రసాద్ క్యాంపు ఏర్పాట్లు పరిశీలించారు. ఎల్ఐసి ఏజెంట్ పరుచూరి నాగభూషణం కన్వీనర్‌గా వ్యవహరించారు. ఎఒ కెవి కోటేశ్వరరావు ఏర్పాట్లు చేపట్టారు. షుగర్ వ్యాధికి ముందస్తు పరీక్షలు, బీపీ, కంటి చూపు పరీక్షలు చేశారు. క్యాంపులో డాక్టర్ మనోహర్, డాక్టర్ అసిఫుల్లా సాధిక్, డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ సాయి కృష్ణ, ఐఎంఎ సభ్యులు సయ్యద్ కరిముల్లా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పిల్లల డాక్టర్ వసంతం వీరరాఘవయ్య

## డెంగీ పట్ల జాగ్రత్తలు వహించండి

**ప్రజాశక్తి - పంగులూరు**

రోగులకు ఇచ్చే మందులతో పాటు వారిలో మానసిక ధైర్యాన్ని నెలకొల్పే విధంగా సూచనలు చేయాలని పిహెచ్‌సి వైద్య సిబ్బందికి ఢిల్లీ సెంట్రల్ టీం సభ్యులు సూచించారు. స్థానిక పిహెచ్‌సిని ఢిల్లీ నుండి వచ్చిన సెంట్రల్ టీం సభ్యులు శుక్రవారం కలిసి మాట్లాడారు. ప్రజారోగ్య నిపుణులు డాక్టర్ సంతాన సేన్, నేషనల్ మానిటర్ అడ్విన పెరయిరా మాట్లాడారు. డెంగ్యూ వ్యాధి గ్రామాల్లో విస్తరిస్తుందని అన్నారు. దీని పట్ల జాగ్రత్త వహించాలని చెప్పారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. వ్యక్తిగతంగా పరిశుభ్రతగా ఉండాలని చెప్పారు. ఇళ్లల్లో వర్షపు నీరు నిలువ లేకుండా చూసుకోవాలని తెలిపారు. అంతకు ముందు విలేజ్ హెల్త్ బిల్డింగ్ పరిశీలించారు. ఎఎన్ఎం, సిహెచ్‌ఒ, ఆశా కార్యకర్తలతో మాట్లాడారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివ చెన్నయ్యతో చర్చించారు. ఆరోగ్య పనుల రికార్డులను పరిశీలించారు. డిస్ట్రిక్ట్ క్వాలిటీ మేనేజర్ జె ధనరాజు, డాక్టర్ శివ చెన్నయ్య, డాక్టర్ బాల రాజేశ్వరి, హరిబాబు, ఎఎన్ఎం ఎస్తేరు రాణి, సిహెచ్‌ఒలు పావని, బిందు, సుస్మిత, శిరీష, సంధ్య, స్వప్నలత, విష్ణువర్ధన్, ఏసోబు, శిల్పా, వాణి, అస్మిత్ పాల్గొన్నారు.

పిహెచ్‌సి సిబ్బందితో మాట్లాడుతున్న సెంట్రల్ టీం సభ్యులు

## వరద బాధితులకు రూ.6 లక్షల సాయం

**ప్రజాశక్తి - యద్దనపూడి**

మండలంలోని పూనూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకుల ఆధ్వర్యంలో రూ.2.04లక్షల ఆర్థిక సహాయాన్ని స్థానిక శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావుకు శుక్రవారం అందజేశారు. అనంతవరం గ్రామ టిడిపి నాయకులు రూ.1.35లక్షలు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బోయపాటి సాంబయ్య, అజయ్, వెంకటరావు, వెంకటేశ్వర్లు, సాంబశివరావు, ఆంజనేయులు, మహిళా నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఇంకొల్లు :** వరద బాధితుల సహాయార్థం మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు రూ.2.60లక్షలు, బోడల మురళీకృష్ణ రూ.50వేలు విరాళాన్ని శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావుకు శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వీరగంధం ఆంజనేయులు, మాజీ సర్పంచ్ బోడల శ్యాంసుందర్, మురళీకృష్ణ, కొల్లూరి శివాజీ, జైచంద్ర పటేల్, సుధాకర్, ఎడ్లూరి దాసు పాల్గొన్నారు.

పశువుల దాణా అందజేస్తున్న అనగాని శివప్రసాద్

## దాణా పంపిణీ

**ప్రజాశక్తి - రేపల్లె**

వరదల వల్ల ముంపునకు గురైన గ్రామాల్లో పశువులకు దాణా శుక్రవారం పంపిణీ చేశారు. పశు పోషకులకు పశు సంవర్ధక శాఖ సరఫరా చేసిన దాణాను మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అందజేశారు. మండలంలోని పెనుమూడి, పల్లెపాలెం, రావి అనంతవరం గ్రామాలకు చెందిన పశు పోషకులకు అందజేశారు. మూడు గ్రామాలకు కలిపి 2టన్నుల దాణాను అందించినట్లు పశు సంవర్ధక శాఖ డిఎహెచ్ఒ హనుమంతరావు తెలిపారు. 150 పశువులకు ఆరోగ్య క్యాంపు ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేశారు. ముంపు గ్రామాల్లో పాడిరైతులకు వైద్య శిభిరాలు ఏర్పాటు చేస్తామని పశు వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. టీడీపీ కార్యనిర్వాహక రాష్ట్ర కార్యదర్శి పంతాని మురళీధరరావు, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ ఎం హనుమంతురావు, రేపల్లె ఎడి డాక్టర్ బెల్లంకొండ నాంచారయ్య, సర్పంచ్ దారం విజయ్, ఎల్ఎస్ ఎ వెంకటేశ్వరావు, రత్నం పాల్గొన్నారు.

ముంపు గ్రామాల్లో పర్యటించిన ఆనందబాబు

## ప్రభుత్వం అండగా ఉంటుంది

**ప్రజాశక్తి - కొల్లూరు**

మండలంలోని ముంపు గ్రామాలైన దోనేపూడి, తోకలవారిపాలెం, తురకపాలెం, కృష్ణ నగర్ తదితర గ్రామాల్లో పర్యటించి ప్రజలకు ధైర్యం చెప్పి నిత్యావసర సరుకులు శాసన సభ్యులు నక్క ఆనందబాబు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి వరదను తానెప్పుడూ చూడలేదని అన్నారు. లంక గ్రామాల ప్రజలు జలవిలయాన్ని చూశారని అన్నారు. ప్రకాశం బ్యారేజీ నిర్మాణం తరువాత ఇలాంటి వరద ఎప్పుడు రాలేదని అన్నారు. వరద రాకముందే అధికారులు అందరినీ అప్రమత్తం చేసి ఆహారం, తాగునీళ్లు అందించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేశామని అన్నారు. పశుసంవర్ధక శాఖను అప్రమత్తం చేసి పశువులకు ఇబ్బంది లేకుండా దాణా అందిస్తున్నామని తెలిపారు. వరద నీరు తగ్గిన తర్వాత నష్టపోయిన రైతుల పొలాలను ఎనిమిరేట్ చేయించి పంటకు నష్ట పరిహారం అందిస్తామని తెలిపారు. ప్రజలందరూ ధైర్యంగా ఉండాలని కోరారు. ప్రజలకు అండగా ప్రభుత్వం ఉంటుందని అన్నారు. వరద అనంతరం త్వరిత గతిన నష్టం అంచనా వేసేందుకు అధికారుల టీములను సిద్ధం చేసినట్లు తెలిపారు. పంట పొలాలతోపాటు ఇళ్లు, పశువులు నష్టం జరిగిన వారి వివరాలు కూడా నమోదు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 8న గంగవరంలో వైద్యశిబిరం

**ప్రజాశక్తి - పంగులూరు**

ఇంకొల్లు మండలం గంగవరం ఆరోగ్య, సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 8న ఆదివారం బిపి, షుగర్ రెగ్యులర్ మెడికల్ క్యాంపు గ్రామంలోని మంచాల వెంకట రామయ్య, రంగమ్మ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు క్యాంప్ కన్వీనర్ కరి బాలచంద్రం శుక్రవారం తెలిపారు. ఉదయం 7 గంటల నుండి 12 గంటల వరకు వైద్య పరీక్షలు చేస్తారని తెలిపారు. డాక్టర్ వలేటి కాంతారావు, పద్మావతి స్మారకార్థం క్యాంపులో డాక్టర్ మంచాల రమేష్ కుమార్, డాక్టర్ అన్నం రాజు సాంబయ్య వైద్య పరీక్షలు చేసి మందులు ఇస్తారని తెలిపారు. పరిసర గ్రామాల ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు రోటరీ అవార్డులు

అద్దంకి రోటరీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం

**ప్రజాశక్తి - అద్దంకి**

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ చెన్నుపల్లి వెంకటేశ్వర్లు సౌజన్యంతో స్థానిక గీతా మందిరంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 15 మంది ఉపాధ్యాయులను నేషనల్ బిల్డర్ అవార్డుతో సత్కరించారు. తొలుత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య అధ్యక్షత వహించారు. సభలో ఆర్టిసి డిపోమేనేజర్ బెల్లం రామమోహనరావు మాట్లాడారు. థామస్ ఎడిసన్ విద్యుత్ బల్బ్ కనుక్కొని వెలుతురిస్తే, గురువు మనలోని అజ్ఞానతిమిరాల్ని తొలగించి విజ్ఞాన జ్యోతుల్ని వెలిగిస్తాడని పేర్కొన్నారు. అవార్డ్స్ కమిటీ ఛైర్మెన్ విద్వాన్ జ్యోతి చంద్రమౌళి మాట్లాడుతూ రోటరీ సంస్థ గత 10ఏళ్ల నుండి అవార్డులు ఇస్తున్నదని పేర్కొన్నారు. రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ రోటరీ ప్రాముఖ్యత ఇచ్చే ఏడు అంశాల్లో విద్యా రంగం అన్నారు. ఉపాధ్యాయులకు నేషనల్ బిల్డర్ అవార్డ్స్ ఇస్తున్నామని పేర్కొన్నారు. డాక్టర్ దేవపాలన మాట్లాడుతూ ఉపాధ్యాయుడు సమస్త జాతి భవిష్యత్ దార్శనికుడని అన్నారు. పుట్టంరాజు శ్రీ రామచంద్రమూర్తి మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతిలో గురువుకి చాలా ప్రాముఖ్యత ఉన్నదని పేర్కొన్నారు. ఎంసి హెచ్ గురవయ్య, డేగ రాజశేఖర్, కె పోతురాజు, ఎన్ పోతురాజు, బి చంద్రశేఖర్, బి పద్మావతి, జి ప్రభావతి, బిఆర్ వాణి, ఎ శివ నాగనాగలక్ష్మి, షేక్ మస్తాన్ వలి. కె కోటేశ్వరకుమార్, పి జాకబ్, వి భవాని శంకర్, ఎన్ శ్రీనివాసులు, ఎస్ తిరుపతిరెడ్డి అవార్డులు అందుకున్నారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి చుండూరి మురళీసుధాకరరావు, మలాది శ్రీనివాసరావు, షేక్ మహమ్మద్ రఫీ, నరసింహారావు, పసుపులేటి ఆంజనేయులు, అళహరి హరి ప్రసాద్, పువ్వాడ రామకోటేశ్వరావు, కాకర్ల వెంకటేశ్వర్లు, ఏ లేవి ప్రసాద్, బాచిన పూర్ణ చంద్రరావు, చెన్నుపల్లి నాగేశ్వరావు, కరి రామయ్య, కొల్లా భువనేశ్వరి, రఘు రామశర్మ, వెంకటరావు పాల్గొన్నారు.

**మార్టూరు రూరల్ :** భవిష్యత్ తరాలను సమున్నతంగా తీర్చిదిద్దేది గురువులేనని, గుడిలాంటి బడిలో నడయాడే దేవుడు గురువని రోటరీ జిల్లా చైర్మన్ జాష్టి వెంకట మోహనరావు అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ రంగంలో సేవలను అందిస్తున్న ఐదుగురు ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను రోటరీ అధ్యక్ష,కార్యదర్శులు మద్దుమాల కోటేశ్వరరావు, మాదాల సాంబశివరావు అందజేశారు. ఈసందర్భంగా మోహనరావు మాట్లాడుతూ తరగతి గదిలోనే దేశ భవిష్యత్ ఉంటుందని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చాటి చెప్పారన్నారు. విద్యార్థులు కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. గురువులు ఉన్న స్థితిలోనే ఉంటూ పిల్లలను ఉన్నత స్థితికి చేర్చేందుకు తపన పడుతుంటారన్నారు. బల్లికురవ, మార్టూరు మండలాల్లోని వలపర్ల ఉపాధ్యాయులు నార్నె సుబ్బారావు,, కొమ్మినేని వారిపాలెం జడ్పీ హెచ్ఎస్ ఉపాధ్యాయులు పల్లం సాంబశివరావు, మార్టూరు ఉపాధ్యాయులు అడిగొప్పుల శ్రీనివాసరావు, బల్లికురవ మండలం కొండాయపాలెం ఉపాధ్యాయురాలు గ్రేస్ సురేఖ, మార్టూరు ఉపాధ్యాయురాలు వంకాయలపాటి వెంకట రామాంజలిను ఘనంగా సన్మానించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ప్రభుత్వంచే ఎంపికైన చెన్నుపల్లి ఉపాధ్యాయులు గరిమిడి శ్రీనివాసరావును ప్రత్యేకంగా అభినందించారు. రోటరీ, ఇన్నర్ వీల్ కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాసరావు, ఇంటూరి ఆంజనేయులు, హఫీజున్, శ్రీదేవి, ఈశ్వరప్రసాద్, రామాంజనేయులు, బసవరాములు, అంకమ్మ చౌదరి, డాక్టర్ భాను చందర్ నాయుడు, నేత్ర వైద్యులు కొర్రపాటి సుబ్రహ్మణ్యం, చెరుకూరి అంజిబాబు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సత్కరిస్తున్న మార్టూరు రోటరీ ప్రతినిధులు

పర్చూరులో మట్టి ప్రతిమలు పంపిణీ చేస్తున్న దృశ్యం

## మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

**ప్రజాశక్తి - పర్చూరు**

మండలంలోని నూతలపాడు రోటరీ గంగ వద్ద పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టితో చేసిన వినాయక ప్రతిమలను శుక్రవారం బహుకరించారు. రోటరీ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ ఆధ్వర్యంలో 550 ప్రతిమలు పంపిణీ చేశారు. కార్యదర్శి కోమటి ఆంజనేయులు, నాగుబైరు శ్రీనివాసరావు, కొల్లా సుబ్బారావు, పాబోలు వెంకన్న, పంబి సదానందరెడ్డి, మున్నంగి వెంకటసుబ్బయ్య, భవనం రాజగోపాలరెడ్డి, దూళిపల్లి సత్యనారాయణ. సర్పంచ్ చిన్నయ్య పాల్గొన్నారు. పర్చూరు వేణుగోపాల స్వామి ఆలయం వద్ద కోటా హరిబాబు, కోటా శ్రీనివాసరావు రెండు వేల మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. రంగు రంగుల ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ నీటిలో కరగకుండ పర్యావరణాన్ని కలుషితం చేస్తుందని వివరించారు. ఆలయ కమిటీ చైర్మన్ రావువారి వెంకట శివప్రసాద్, వైస్ ఎంపిపి కోటా ప్రసన్న, న్యాయవాది ఓగ్గిశెట్టి గోవిం దరాజులు, తులసి నాగమణి, సామ్రాజ్యం, కంచనపల్లి రమేష్ పాల్గొన్నారు.

**ఇంకొల్లు :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా హరిహర ధార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో వినాయక మట్టి విగ్రహాల ప్రతిమల కిట్లను పంపిణీ చేశారు. మట్టి వినాయక విగ్రహంతో పాటు పత్రి పూల కిట్టులా ఏర్పాటు చేసి అందించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గత రెండేళ్ల నుంచి పంపిణీ చేస్తున్నట్లు ధార్మిక సేవా సమితి సభ్యులు కోట హనుమంతరావు తెలిపారు.

**చీరాల :** పట్టణంలోని కొట్లబజారులోని ఓగేటి శ్రీనివాస శాస్త్రి సౌజన్యంతో వినాయక మట్టి ప్రతిమలను ఒకటవ పట్టణ సిఐ శ్రీనివాసరావు అందజేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వాడకాన్ని అరికట్టాలని అన్నారు. 500మందికి మట్టి వినాయక ప్రతిమలను అందజేశారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకుల పూర్తి వివరాలు తెలియజేయాలని అన్నారు. మండపాల వద్ద అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మహా గణపతి యూత్ విశ్వనాథ శాస్త్రి, సిద్ధునాథ శాస్త్రి, సాయి, యశ్వంత్ పాల్గొన్నారు.

## బాధితులకు నిత్యావసరాలు పంపిణీ

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**

కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లోని లంక గ్రామాలైన ఓలేరు, పల్లెపాలెం, దోనేపూడి, తోకలవానిపాలెం, తురకపాలెం, కృష్ణనగర్ గ్రామాల్లో ఎంఎల్ఎ నక్క ఆనందబాబు శుక్రవారం పర్యటించారు. ప్రభుత్వం ద్వారా బియ్యం, నిత్యవసర సరుకులను ఆయన పంపిణీ చేశారు. ప్రకాశం బ్యారేజీ నిర్మాణం జరిగిన తర్వాత ఇలాంటి వరద ఎప్పుడు రాలేదన్నారు. వరద తగ్గడంతో గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నట్లు తెలిపారు. అనారోగ్యంకు గురికాకుండా గ్రామాల్లో శుభ్రపరిచే దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విధాల అండగా ఉండి కృషి చేశారని అభినందించారు. రైతులు పూర్తిగా పంటలు నష్టపోయారని అన్నారు. నీళ్ల తగ్గగానే పంటల నష్టం అంచా వేసి నష్టపరిహారం అందిస్తామన్నారు. ప్రజలంతా ధైర్యంగా ఉండాలని కోరారు. ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందన్నారు. టిడిపి నాయకులు పరుచూరి రమేష్, మైనేని మురళీకృష్ణ, కనగాల మధుసూదన్ ప్రసాద్, జనసేన నాయకులు ఊస రాజేష్ పాల్గొన్నారు.

## బోర్డులు లేని సచివాలయ భవనాలు

**ప్రజాశక్తి - పంగులూరు**

పంచాయతీ, సచివాలయాల భవనాలపై వాటి పేర్లను తెలిపే బోర్డులు లేకపోవడంతో వెలవెల పోతున్నాయి. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఎన్నికల సమయంలో అప్పటి సిఎం ఫోటోతో ఉన్న బోర్డులు తొలగించారు. ఎన్నికలు పూర్తయి ఆరు నెలల కావస్తున్న బోర్డులు మాత్రం మళ్లీ ఏర్పాటు చేయలేదు. దీనిపట్ల ప్రజలు ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు. గత మే నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అంతకు ముందు మూడు నెలల క్రితమే గ్రామాల్లో రాజకీయ పరమైన ఫ్లెక్సీలు, జెండాలు, బోర్డులను అధికారులు తొలగించారు. కొత్తగా ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ ఫోటోలు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించడంతోపాటు ఫోటోలను అన్ని ప్రభుత్వ కార్యాలయాలతోపాటు పంచాయితీలు, సచివాలయాలకు పంపించారు. కానీ పంగులూరు సచివాలయం1పై నేటికీ ఫోటోలు, బోర్డులు లేకపోవడం గ్రామంలో చర్చనీయాంశమైంది. అధికారులు తక్షణమే ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

బోర్డు లేకుండా ఉన్న పంగులూరు సచివాలయం

## పాఠశాలలకు వాలీబాల్స్ బహూకరణ

**ప్రజాశక్తి - అద్దంకి**

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉన్నత పాఠశాలకు వాలీబాల్ బహుకరణ చేసినట్లు స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ బెల్లం రామ్మోహన్రావు తెలిపారు. మొట్ట మొదటిసారిగా స్థానిక బాలికల పాఠశాలకు వాలీబాల్‌ను పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులకు శుక్రవారం అందజేశారు. మిగిలిన పాఠశాలలకు వాలీబాళ్లను అందజేస్తానని తెలిపారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. మొదటి ర్యాంకు సాధించటానికి 100 సూత్రాలు పుస్తకాన్ని బహుకరించారు. కార్యక్రమంలో సిఐ మహబూబ్బి, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

పాఠశాలకు వాలీబాల్ అందజేస్తున్న ఆర్టీసీ డిఎం

పంటల అవగాహన మెటీరియల్ అందిస్తున్న ఎఒ

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

**ప్రజాశక్తి - చీరాల**

మండలంలోని గవినివారిపాలెంలో ప్రకృతి వ్యవసాయం, మట్టి నమూనా పరీక్ష సిఫార్సుల ప్రకారం సమతుల్య ఎరువుల యాజమాన్యంపై రైతులకు అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. జిల్లా శిక్షణ కేంద్రం కోఆర్డినేటర్, డిడిఎ ఎం విజయనిర్మల మాట్లాడుతూ రైతులు విధిగా ప్రకృతి వ్యవసాయం, సమతుల ఎరువులు యాజమాన్యం పద్ధతులు పాటించాలని చెప్పారు. శాస్త్రవేత్తల సిఫార్సు ప్రకారం ఎరువులు వేసి సాగు ఖర్చు తగ్గించుకొని నాణ్యమైన అధిక దిగుబడి పొందాలని తెలిపారు. విత్తన శుద్ధి పాటించాలని అన్నారు. వరి ఎదబెట్టటం, మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే ఖర్చు తగ్గించుకోవచ్చని అన్నారు. ఏరువాక శాస్త్రవేత్త ఉషారాణి మాట్లాడుతూ వరిలో మండలానికి అనుకూలమైన వంగడాల రకాల గురించి వివరించారు. మొక్కజొన్న, వేరుశనగ పంటల రకాలను తెలిపారు. ఎడిఎ రత్న కుమారి వివిధ పంటలపై సమగ్ర పోషక యాజమాన్యం వివరించారు. ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనర్ భారతి ప్రకృతి వ్యవసాయం వలన ప్రయోజనాలు వివరించారు. కార్యక్రమంలో ఎఒ సుమతి, విఎఎలు, రైతులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న ఎఒ కె వెంకటకృష్ణ

## వరిలో కాలిబాటలు తీయాలి

**ప్రజాశక్తి - అద్దంకి**

వరిలో కాలి బాటలు తప్పనిసరిగా తీయాలని ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మండలంలోని కలవకూరులో పొలంబడి శుక్రవారం నిర్వహించారు. 25నుండి 30 రోజుల నారును నాటుకోవాలని చెప్పారు. నాటు వేసేటప్పుడు నారు కోసలు తుంచి నాటు కోవాలని చెప్పారు. దీని వలన కాండం తొలుచు పురుగు నివారించ వచ్చని తెలిపారు. నాటు వేసిన తరువాత ప్రతి రెండు మీటర్లకు ఒక అడుగు అంటే 30సెంటీ మీటర్ల వెడల్పు బాటలు తీసుకోవాలని చెప్పారు. తూర్పు, పడమర దిశలో కాలిబాటలు తీసుకోవాలని సూచించారు. దీని వలన గాలి, వెలుతురు ప్రసరించి బాగా పెరుగుతాయని తెలిపారు. నాటు వేసిన 2 రోజుల్లో కలుపు మందు ప్రెటిలా క్లోర్ 600 ఎంఎల్ ఎకరాకు ఇసుకలో కలిపి చల్లుకోవాలని సూచిం చారు. ఎఈఓ కోటేశ్వరరావు, బిఎఎ మస్తానరావు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవార్డుకు ఎంపికైన పుట్టంరాజు

**ప్రజాశక్తి - అద్దంకి**

శ్రీరామచంద్రమూర్తి

అభిలాష్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా విద్యారంగంలో విశేష కృషిచేసిన ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేయనున్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత కాల సాధన అవార్డుకు విశ్రాంత హెచ్ఎం పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి ఎంపికయ్యారు. తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో ఈనెల 08న అవార్డు అందుకోనున్నారు. అవార్డుకు ఎంపికైన శ్రీరామచంద్ర మూర్తిని రోటరీ, సాహితీ మిత్ర మండలి ప్రతినిధులు అభినందించారు.

# సేవా కార్యక్రమాల్లో ఎస్ఎఫ్ఐ నేతలు

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

విజయవాడ వరద బాధితులకు సేవా కార్యక్రమాలలో ప్రకాశం జిల్లా ఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు. వరదల ఉధృతి కారణంగా సర్వం కోల్పోయిన విజయవాడ ప్రజల వద్దకు ఎస్ఎఫ్ఐ ప్రకాశం జిల్లా కమిటీ నాయకులు వెళ్లి వారికి ఆహారం, నీళ్లు, బిస్కెట్స్ అందించారు. ప్రభుత్వం అందించే సహాయక కార్యక్రమాలు ప్రజలకు ఏమాత్రం సరిపోవడం లేదు. పేద ప్రజలు సర్వసం కోల్పోయారు. కట్టుబట్టలతో రోడ్లపై నుంచున్నారు. కష్టపడి నిర్మించుకున్న ఇల్లు దెబ్బతిన్నాయి. ఇంటిలోని వస్తువులన్నీ వరదల్లో కొట్టుకుపోయాయి. ఇప్పటికీ నీటి స్థాయి తగ్గలేదు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు వెళ్లి ప్రతి వ్యక్తి సమస్యను తీర్చే విధంగా ప్రయత్నం చేయాలి. ఎస్ఎఫ్ఐ ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థుల వద్ద నుంచి విరాళాలు సేకరించి వరద బాధితులకు నీళ్లు, ఆహారం, పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు, యువకులు వరద బాధితులకు సహాయపడే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి వినోద్, ఒంగోలు నగర కార్యదర్శి బి వీరాస్వామి, ఒంగోలు నగర కమిటీ సభ్యులు 8 మంది పాల్గొన్నారు.

మంచినీటి బాటిళ్లు అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

# ఓరియంట్ గనిలో జారిపడిన హైవాల్

**- నిలిపేసిన క్వారీలో కావడంతో తప్పిన ప్రమాదం**

**- పరిశీలించిన ఎస్పీ దామోదర్**

క్వారీలో పరిశీలిస్తున్న ఎస్పీ దామోదర్

**ప్రజాశక్తి-చీమకుర్తి**

స్థానిక ఓరియంట్ గనిలో హైవాల్ జారి పడింది. గత ఏడాదిగా ఆపేసిన క్వారీ కావ డంతో పనిలో కార్మికులు ఎవరూ లేకపోవ డంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. వివరాల లోకి వెళితే.. గత ఏడాదిగా ఓరియంట్ గ్రానైట్ లో క్వారీయింగ్ నిలిపివేశారు. ఈ నేపథ్యంలో ఇటీవల వర్షాల కారణంగా శుక్రవారం తెల్ల వారుజామున హైవాల్ ఒక్కసారిగా కిందికి పడి పోయింది. తడిసిన మట్టి పెళ్ళలు, రాళ్ల కిం దకు జారాయి. అయితే క్వారీయింగ్ నిలి పేసిన కారణంగా పనులు జరగకపోవడంతో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. ప్రమాదం తప్పింది. శుక్రవారం ఎస్పీ దామోదర్, స్థానిక సిఐ ఎం సుబ్బారావు, ఎస్ఐ కృష్ణయ్య, మైన్స్ డిడి జగన్నాథరావు, ఇతర అధికారులు సంఘ టనాస్థలాన్ని పరిశీలించారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

వినాయక చవితి సందర్భంగా జిల్లా ప్రజలకు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు శుభాకాంక్షలు తెలియజేశారు. తలపెట్టిన ప్రతి కార్యం విఘ్నాలు కలగకుండా కాపాడాలని ఆ వినాయకుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

**మాగుంట శుభాకాంక్షలు..**

వినాయక చవితి సందర్భంగా జిల్లా ప్రజలకు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. విఘ్నాలకు, సకల దేవగణాలకు అధిపతి, అన్ని శుభకార్యాలలో తొలి పూజ అందుకొనే వినాయకస్వామి భాద్రపద మాసం చతుర్థిన జన్మించటంతో దేశ ప్రజలు వినాయకచవితిగా జరుపుకుంటారన్నారు.

**మాజీ మంత్రి సురేష్ శుభాకాంక్షలు..**

**కొండపి:** మన భారతీయులు జరుపుకొనే ముఖ్యమైన పండుగలలో వినాయకచవితి పండుగ అని మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. ప్రజలందరికీ వినాయకచవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రతి గృహానికి రూ.25 వేల పరిహారం అందించాలి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి**

**ప్రజాశక్తి-భట్టిప్రోలు**

కృష్ణానది వరదల కారణంగా లంక గ్రామాల్లో ముంపునకు గురైన ప్రతి గృహానికి ప్రభుత్వం 25 వేల రూపాయల నష్టపరిహారం అందించి ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.రమాదేవి డిమాండ్ చేశారు. భట్టిప్రోలు, కొల్లూరు మండలాల్లోని వరద ముంపునకు గురైన లంక గ్రామాలలో శుక్ర వారం సిపిఎం బందం పర్యటించి.. బాధితు లను పరామర్శించింది. ఈ సందర్భంగా రమా దేవి మాట్లాడుతూ వరద కారణంగా బాధితుల గృహాల్లో ఉన్న అనేక రకాల వస్తువులు తడిసి పోయి పాడయ్యాయని, వీటిని దష్టిలో ఉంచు కొని పరిహారం అందించాలన్నారు. అదేవిధంగా రైతులు సాగుచేసిన వాణిజ్య పంటలు పూర్తిగా నీట మునిగిపోయి.. తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. తక్షణమే అధికారులతో పంట నమోదు చేపట్టి నష్టపరిహారం అందించాల న్నారు. ముఖ్యంగా లంక గ్రామాల్లో వ్యవసాయ కార్మికులకు పనులు లేక ఉపాధిని కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. వీరికి ఉపాధి అవకాశాలు ప్రభుత్వమే కల్పించాలన్నారు. ముఖ్యంగా ఎన్నో ఏళ్లుగా లంక గ్రామాలను పట్టిపీడిస్తున్న మురుగునీటి పారుదల సమస్య పరిష్కారం కావడం లేదని, వరదలు, విపత్తులు వచ్చినప్పుడు మాత్రమే అధికారులు, నాయ కులు మురుగుపై చర్యలు తీసుకోవాలని చెప్ప టం తప్ప తదనంతరం దానిని విస్మరిస్తున్నారని పేర్కొన్నారు. పంట పొలాల్లో ఉన్న వరద నీరు బయటకు వెళ్లే మార్గం లేక రోజుల తరబడి నిల్వ ఉండాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు. గ్రామాలలో ఉన్న పెద్ద పెద్ద గుంటల్లో వరద నీరు నిలబడి ఆకులుఅలమలు కుళ్లిపోయి దుర్వాసన వెదజల్లుతున్నాయన్నారు. ప్రజలకు అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. మురుగునీటి కారణంగా దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున దోమల నిర్మూలనకు అవ సరమైన మందులను కూడా పంచాయతీల ద్వారా యుద్ధ ప్రాతిపదికన చల్లించి.. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య మాట్లాడుతూ ఎన్నడూ లేనివిధంగా కృష్ణా నదికి సంభవించిన వరదతో ప్రజలు అన్ని రకాల నష్టాలు ఎదుర్కొన్నారని, వీటి నుండి బయటపడేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు ఈ క్రాప్‌తో సంబంధం లేకుండా 22 లంక గ్రామాలలో ఉన్న ప్రతి పంటనూ నమోదు చేసుకుని రైతులకు నష్టపరిహారం గతంలో మాదిరిగా కాకుండా పెంపుదల చేసి అందించాలని సూచించారు. వరద బాధితులకు, రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేంత వరకు సిపిఎం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం బాపట్ల జిల్లా కమిటీ సభ్యులు టి కష్ణమోహన్, రైతుసంఘం నాయకులు బిఎల్‌కే ప్రసాద్, వేములపల్లి వెంకటరామయ్య, జి.సుధాకర్, ఎం.సత్యనారాయణ, బి.సుబ్బారావు, పి.మనోజ్ పాల్గొన్నారు.

కోతకు గురైన పొలాలు

## వరద ప్రభావంతో పంట భూముల కోత..

**ప్రజాశక్తి-భట్టిప్రోలు**

కృష్ణా నదికి సంభవించే వరదల కారణం గా నదిని ఆనుకున్న పంట పొలాలు ఉధతికి కోతకు గురై నదిలో కలిసిపోతున్నాయని ఆ ప్రాంత రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల సంభవించిన భారీ వరదకురోలు మండలంలోని ఓలేరు, పల్లెపాలెం, పెదలంక, తిప్పల కట్ట గ్రామాల వద్ద నదిని ఆనుకుని ఉన్న పంట పొలాలు పూర్తిగా పొరవడికి విరిగి పోయి నదిలో కలిసిపోయాయి. ఈ పరిస్థితిని శుక్రవారం లంక గ్రామాల్లో పర్యటించిన వేమూరు శాసనసభ్యులు నక్క ఆనందబాబు దష్టికి తీసుకువెళ్లడంతో ఆయన పలువురు టిడిపి జనసేన పార్టీ, నాయకులు మరియు రైతులతో కలసి ఆ ప్రాంతాలను పరిశీలిం చారు. కోతకు గురవుతున్న ప్రాంతాల్లో అధి కారులతో పరిశీలన చేపట్టి అందుకు చేపట్ట వలసిన చర్యలపై విశ్లేషిస్తామని ఆనందబాబు హామీనిచ్చారు. నష్టపోయిన పంటలకు ఈ క్రాప్ నమోదుతో సంబంధం లేకుండా ప్రతి పంటకు నష్టపరిహారం అందిస్తామని ఎమ్మెల్యే ఆనందబాబు రైతులకు హామీ ఇచ్చారు.

# సహాయనిధికి రూ.10 లక్షల విరాళం

**మంత్రి గొట్టిపాటికి చెక్కు ఇచ్చిన పెద్దిరెడ్డి గోపాల్‌రెడ్డి**

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

విజయవాడ వరద బాధితుల సహాయార్థం శర్వాణి ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గోపాల్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.10 లక్షల విరాళం అందజేశారు. ఈ మొత్తాన్ని తాడేపల్లిలోని గొట్టిపాటి నివాసంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు జనచైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డితో కలసి రూ.10 లక్షల చెక్కును అందించారు. ఈ సందర్భంగా వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం త్వరలో ఆర్థిక సహకారాన్ని అందిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.


మంత్రి గొట్టిపాటికి చెక్కు అందజేస్తున్న దృశ్యం

## విజయవాడకు లక్ష ఆహార ప్యాకెట్లు

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

విజయవాడ వరద బాధితుల సహాయార్థం దాతల సహకారంతో సుమారు లక్షల ఆహార ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్, క్యాండిల్స్, అగ్గిపెట్టెలను పంపించారు. కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆదేశాలతో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా నుండి పెద్ద ఎత్తున ఆహార పాకెట్స్, వాటర్ బాటిల్స్, క్యాండిల్స్, అగ్గిపెట్టెలను శుక్రవారం విజయవాడకు పంపించారు. విజయవాడ నగరంలో సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రకాశం జిల్లాకు చెందిన రెవెన్యూ, ఇతర శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో ఆహార పాకెట్స్‌ను వరద బాధితులకు పంపిణీ చేయనున్నారు.

## వరద బాధితులకు రూ.60 వేల విరాళం

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు విజయవాడ ముంపు, వరద బాధితులకు సహాయార్థం ఒంగోలు నగర సమితి ఆధ్వర్యంలో రెండు రోజులపాటు రూ.60 వేలు విరాళాలు సేకరించి సిపిఐ రాష్ట్ర వరద బాధితుల సహాయనిధికి అందజేసినట్లు ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి తెలిపారు. శుక్రవారం మల్లయ్య లింగం భవనంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిధి సేకరణలో నాయకులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత

**ఎస్పీ తుషార్‌డూడి**

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

నిత్యం ప్రజాసేవలో నిమగ్నమై ఉండే పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తామని ఎస్పీ తుషార్‌డూడి తెలిపారు. పోలీస్ సిబ్బంది శాఖాపరమైన సమస్యల పరిష్కారానికి శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ 'పోలీస్ గ్రీవెన్స్ డే' కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ముఖ్య ప్రాధాన్యతను ఇస్తూ సిబ్బంది వత్తిపరమైన, ఆరోగ్యపరమైన, వ్యక్తిగతమైన పలు సమస్యలను పరిష్కరించటానికి జిల్లా ఎస్పీ గ్రీవెన్స్-డే ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పోలీస్ సిబ్బంది పాల్గొని వారికి ఉన్న సమస్యలను ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. పోలీస్ సిబ్బంది విన్నవించుకున్న సమస్యలను ఎస్పీ కూలంకషంగా విని, విన్నపాలను పరిశీలించి సత్వర పరిష్కారానికి అవకాశం వున్న సమస్యలను వెంటనే పరిష్కరించారు. మిగిలిన సమస్యలకు త్వరలోనే పరిష్కారం చూపుతామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల ధన, మాన, ప్రాణాల రక్షణ కోసం పాటుపడుతూ నిత్యం ప్రజా సేవలో నిమగ్నమై ఉండే పోలీస్ సిబ్బంది యొక్క సమస్యలను తెలుసుకొని వాటిని సత్వరమే పరిష్కరించడానికి గ్రీవెన్స్-డే కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమై ఉండే పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తామన్నారు. పోలీస్ సిబ్బంది వారి శాఖాపరమైన సమస్యలను పరిష్కరించుకొనేందుకు 'పోలీస్ గ్రీవెన్స్-డే' కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్.బి ఇన్స్పెక్టర్ జి.నారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.